# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 330, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) మంగళవారం - 11 - ఫిబ్రవరి - 2025


## మారుతున్న ప్రజల మూడ్ - చంద్రబాబు అనూహ్య నిర్ణయం..!!

### పబ్లిక్ మూడ్ ఎలా ఉందనే అంశం పై చంద్రబాబు ఫోకస్

- తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు పైన కసరత్తు జరుగుతోంది
- ప్రతీ మహిళకు నెలకు రూ 1500 హామీ అమలు పైన ఇంకా నిర్ణయం తీసుకోలేదు
- ఈ నెల 28న ప్రభుత్వం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టనుంది
- మిగిలిన పథకాలు వచ్చే ఆర్థిక సంవత్సరంలో అమలుకు నిర్ణయించారు.


వివరాలు 2లో..

అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు ఆలోచనల్లో మార్పు కనిపిస్తోంది. సంక్షేమ పథకాల అమలు పైన ఒత్తిడి పెరుగుతోంది. ఇదే సమయంలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి సహ కరించటం లేదు. ఇప్పటికే అప్పులు చేస్తున్నారు.

## నువు మళ్లీ గెలిస్తే రాజకీయాలు వదిలేస్తా: కేటీఆర్


2

- ఇక్కడ కురుక్షేత్ర యుద్ధం సాగుతోంది
- అల్లుడికి కట్నం కోసం లగచర్ల భూములు గుంజు కున్నాడు.
- కోస్గిలో జరిగిన బీఆర్ఎస్ 'రైతుదీక్ష'లో కేటీఆర్ మాట్లాడారు.

నారాయణపేటజిల్లా:ఏడాదిగా కొడంగల్‌లో దుర్యోధనుడి పాలన సాగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.సోమవారం(ఫిబ్రవరి10) కోస్గిలో

## జగన్ అసెంబ్లీ రూల్స్ తెలుసుకుంటే బాగుంటుంది


వివరాలు 2లో..

- ఫిబ్రవరి 24 నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు
- ఢిల్లీలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ ప్రెస్ మీట్
- 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే జగన్ పై చర్యలు తీసుకునే అవకాశం ఉందన్న అయ్యన్న

## సీఐడీ విచారణకు డుమ్మా కొట్టిన రామ్ గోపాల్ వర్మ


2

- వర్మను వెంటాడుతున్న వరుస కేసులు
- తాజాగా 'కమ్మ రాజ్యంలో కడప రెడ్లు' సినిమాకు సంబంధించి కేసు
- విచారణకు హాజరుకావాల్సి ఉన్న ఆర్జీవీ

## ట్రంప్ బాటలో... అక్రమ వలసదారుల యూకే ఉక్కుపాదం


2

- అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న ట్రంప్
- అక్రమ వలసలకు ముగింపు పలుకుతామన్న యూకే ప్రధాని
- యూకేలో చాలా మంది అక్రమంగా పనిచేస్తున్నారని వ్యాఖ్య

## ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాఫిక్ జామ్... 300 కి.మీ. మేర నిలిచిన వాహనాలు


2

- ప్రయాగ్ రాజ్ వెళ్లే హైవేపై మొత్తం నిలిచిపోయిన వాహనాలే!
- ముందుకు వెళ్లలేక, వెనక్కి రాలేక రోడ్డుపైనే నిలిచిన జనం
- సంగం రైల్వే స్టేషన్ మూసివేసిన అధికారులు

## కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు


2

- ప్రజాప్రతినిధుల కేసుల వేగవంతంపై దాఖలైన పిటిషన్‌లో నోటీసులు
- దోషులుగా తేలిన నేతలను ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించాలని పిటిషన్
- క్రిమినల్ కేసులు ఉంటే ఉద్యోగంలో చేరేందుకు అనర్హులని పేర్కొన్న సుప్రీంకోర్టు
- ప్రజాప్రతినిధులుగా ఎలా అర్హులు అవుతారని ప్రశ్న

## సోనియా పేరుతో ఓట్లు అడిగితే ఏం లాభమో చెప్పిన సీఎం రేవంత్

- మేం అసెంబ్లీ ఎన్నికల్లో సోనియా గాంధీ పేరుతోనే ఓట్లు అడిగాం
- తన పేరుతో ఓట్లు అడిగితే జరిగే నష్టాన్ని భలేగా అభివర్ణించారు
- తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగిన వాతావరణం వేరు
- ఎన్నికల వేళలో.. తాము సోనియాగాంధీ పేరుతోనే ఓట్లు అడుగుతామని.. తన పేరుతో ఓట్లు అడిగితే జరిగే నష్టాన్ని భలేగా అభివర్ణించారు.
- .రేవంత్ తెలివే తెలివి అన్న భావన కలిగేలా చేశారని చెప్పాలి


2లో

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలే మాటలన్నట్లుగా ఆయన మాట్లాడతారు. జుట్టున్నమ్మ ఏ కొప్పు పెట్టిన బాగానే ఉంటుందన్నట్లుగా మాటలు బాగా చెప్పే సీఎం రేవంత్ తరచూ తన సత్తా చాటుతూ ఉంటారు. అవకాశం లభించిన ప్రతి సందర్భంలోనూ

## 'ప్రజాస్వామ్యంలోభౌతిక దాడులకు ఏ మాత్రం స్థానం లేదు'



- అర్చక వృత్తిలో ఉన్న వ్యక్తిపై జరిగిన ఈ అమానుష దాడి నిందనీయం, బాధాకరం, దురదృష్టకరం
- 'చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీ రంగ రాజన్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను

ఢిల్లీ: చిలుకూరు బాలాజీ ప్రధానార్చకుడు శ్రీ రంగరాజన్‌పై జరిగిన దాడిని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఖండించారు. 'చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీ రంగ రాజన్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను.

## ఢిల్లీలో కాంగ్రెస్ 70 స్థానాల్లో పోటీచేస్తే 67 చోట్ల డిపాజిట్ గల్లంతు!


2

- 1998 నుంచి పదిహేనేళ్ల పాటు ఢిల్లీని ఏలిన కాంగ్రెస్
- 2013 లో ఆమ్ ఆద్మీ పార్టీలో ఘోర పరాజయం
- 2015 నుంచి ఎన్నికల్లో ఊసే లేకుండా పోయిన పార్టీ

## రేవంత్ రెడ్డికి ఢిల్లీలో రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకడం లేదు: హరీశ్ రావు



2లో

- రేవంత్ రెడ్డి అక్టోబర్ నుండి 11సార్లు ఢిల్లీకి వెళ్లారన్న హరీశ్ రావు
- రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకడం లేదా? అని అడిగితే ఫోన్ చూపించారని ఎద్దేవా
- ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల ధర్నాకు హరీశ్ రావు మద్దతు

## జగన్ ఇంటిపై ప్రభుత్వ నిఘా.. వైసీపీ తప్పు చేసిందా?

### మాజీ సీఎం జగన్ భద్రతపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించిన వైసీపీ..

2లో

- ప్రమాదానికి గల కారణాలు తెలుసుకునేందుకు జగన్ ఇంటి చుట్టూ ఉన్న సీసీ కెమెరా పుటేజ్
- మాజీ సీఎం జగన్ భద్రతపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించిన వైసీపీ
- వైసీపీకి పెద్దగా నష్టం లేకపోయినా, భవిష్యత్ లో రాజకీయంగా ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురయ్యే అవకాశాలు
- అధికార, ప్రతిపక్షాల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలకు దారితీశాయి



అమరావతి : మాజీ సీఎం జగన్ ఇంటి పరిసరాల్లో నిఘాకు ప్రభుత్వం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇటీవల జగన్ ఇళ్లు, వైసీపీ పార్టీ ప్రధాన కార్యాలయం ఎదురుగా అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకునేందుకు జగన్ ఇంటి చుట్టూ ఉన్న సీసీ కెమెరా పుటేజ్ అప్పగించాల్సిందిగా

## నువు మళ్లీ గెలిస్తే రాజకీయాలు వదిలేస్తా: కేటీఆర్

మొదటి పేజి తరువాయి

జరిగిన బీఆర్ఎస్ 'రైతుదీక్ష'లో కేటీఆర్ మాట్లాడారు.'ఇక్కడ కురుక్షేత్ర యుద్ధం సాగుతోంది. 14 నెలలుగా రేవంత్‌రెడ్డి తన కుటుంబ సభ్యుల కోసం పని చేస్తున్నాడు. అల్లుడికి కట్నం కోసం లగచర్ల భూములు గుంజుకున్నాడు. కుట్రతో అదానీకి,తన అల్లుడి కంపెనీకి భూములు ఇస్తున్నాడు. బీఆర్ఎస్ కార్యకర్తలను అరెస్టు చేయించారు.లగచర్ల బాధితుల తరపున బీఆర్ఎస్ ఢిల్లీలో పోరాడింది. గిరిజనులు తలచుకుంటే రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో మళ్లీ గెలవడు. రేవంత్ రెడ్డి దమ్ముంటే రాజీనామాచేసి కొడంగల్‌లో పోటీ చేసి గెలువు.ఇక్కడ మా పార్టీ అభ్యర్థికి 50 వేల మెజార్టీ కంటే ఒక్క ఓటు తక్కువ వచ్చినా నేను రాజకీయ సన్యాసం చేస్తా'అని కేటీఆర్ సవాల్ చేశారు.

రైతుదీక్షలో కేటీఆర్ కా?మెంట్స్..

రాష్ట్రంలో 25 శాతం మంది రైతులకు కూడ రుణమాఫీ కాలేదు,తమ హయాంలో 73 వేల కోట్ల రూపాయలను 12 సార్లు రైతుల ఖాతాల్లో రైతుబంధు వేశాం,ఈ ప్రభుత్వం ఒక్కొక్క రైతుకు 17 వేల 500 రూపాయలు బాకీ ,ఉంది,ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కొడంగల్‌లో బీఆర్ఎస్ అభ్యర్ది నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం,ఇక్కడి కంది రైతుల దాన్యం కొనుగోలు చేయలేని దుస్థితి నెలకొంది,రాష్ట్రంలో ఏ ఒక్క గ్రామంలోనైనా పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగితే ,ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా,లగచర్లలో భూములకు ఒక్కో ఎకరానికి నీవు ఇచ్చే 20 లక్షలకు అదనంగా పార్టీ పరంగా 5 లక్షల రూపాయలు ఇస్తాం రేవంత్ రెడ్డి సొంత పొలాలు కంపెనీలకు ఇవ్వాలి,తెలంగాణలో ఎక్కడ రైతులకు,పార్టీ కార్యకర్తలకు నష్టం కలిగినా మేం రక్షణగా ఉంటాం,కొడంగల్ ఎత్తిపోతల పథకం కేవలం కమీషన్ల కోసమే

## సీఐడీ విచారణకు డుమ్మా కొట్టిన రామ్ గోపాల్ వర్మ

హైదరాబాద్ : సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మను వరుస కేసులు వెంటాడుతున్నాయి. సోషల్ మీడియాలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ లపై అనుచిత పోస్టులు పెట్టిన కేసులో ఇప్పటికే సీఐడీ విచారణకు వర్మ హాజరయ్యారు. ఇదే సమయంలో ఆయనకు మరో కేసులో సీఐడీ పోలీసులు నోటీసులు అందజేశారు. ఈరోజు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే, తాజా సినిమా ప్రమోషన్ లో బిజీగా ఉన్నానని... విచారణకు హాజరు కావడానికి తనకు 8 వారాల సమయం ఇవ్వాలని కోరుతూ తన తరపు న్యాయవాదిని సీఐడీ కార్యాలయానికి వర్మ పంపారు. దీంతో, వర్మకు రేపు మరోసారి నోటీసులు ఇవ్వాలని సీఐడీ అధికారులు యోచిస్తున్నారు. తాజా కేసు వివరాల్లోకి వెళితే... 2019లో 'కమ్మ రాజ్యంలో కడప రెడ్లు' పేరుతో ఒక సినిమాను తెరకెక్కించారు. అయితే ఈ చిత్రం టైటిల్ పై కొందరు హైకోర్టులో పిటిషన్ వేశారు. దీంతో 'అమ్మ రాజ్యంలో కడప బిడ్డలు' అనే పేరుతో సినిమాను విడుదల చేశారు. అయితే, యూట్యూబ్ లో మాత్రం 'కమ్మ రాజ్యంలో కడప రెడ్లు' పేరుతోనే విడుదల చేశారంటూ మంగళగిరి సమీపంలోని ఆత్మకూర్ కు చెందిన బందారు వంశీకృష్ణ సీఐడీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సినిమాలోని అభ్యంతరకర సన్నివేశాలను కూడా తొలగించలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ మనోభావాలు దెబ్బతినేలా సినిమా తీశారని చెప్పారు. దీంతో, మంగళగిరిలోని సీఐడీ పోలీస్ స్టేషన్ లో నవంబర్ 29న కేసు నమోదయింది. ఈ క్రమంలో, ఆర్జీవీకి సీఐడీ పోలీసులు నోటీసులు అందించారు. ఈరోజు విచారణకు హాజరు కావాల్సి ఉండగా... ఆయన డుమ్మా కొట్టారు.

## కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు

న్యూఢిల్లీ : ప్రజాప్రతినిధుల కేసుల వేగవంతంపై దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను మార్చి 4వ తేదీకి వాయిదా వేసింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ అశ్వినీ ఉపాధ్యాయ్ 2016లో దాఖలు చేసిన పిల్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం ఈరోజు విచారణ జరిపింది. 42 మంది ఎంపీలపై క్రిమినల్ కేసులు ఉన్నాయని, కొన్నిచోట్ల ప్రజాప్రతినిధులపై 30 ఏళ్లుగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయంటూ అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా నివేదికను సమర్పించారు. ఈ నివేదికలో పలు కీలక అంశాలను పేర్కొన్నారు. దేశంలో చాలా చోట్ల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు లేవన్నారు. నిందితులు ఏళ్లుగా విచారణకు రాకపోవడం, పదేపదే వాయిదాలు కోరుతుండటం జాప్యానికి మరో కారణమని నివేదికలో పొందుపరిచారు. ఈ నివేదికను సుప్రీంకోర్టు పరిశీలించింది. క్రిమినల్ కేసులు ఉంటే ఉద్యోగంలో చేరేందుకు అనర్హులని, అలాంటిది ప్రజాప్రతినిధులుగా ఎలా అర్హులు అవుతారని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం మరింత పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, దానికి అనుగుణంగా ఉన్నత పరిష్కారం ఆలోచించాలని సూచించింది. సుప్రీంకోర్టు ఆదేశాలను కొన్ని రాష్ట్రాలు అమలు చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేసింది. అనంతరం కేంద్రానికి, ఈసీకి నోటీసులు జారీ చేసి, తదుపరి విచారణను వాయిదా వేసింది.

## ఢిల్లీలో కాంగ్రెస్ 70 స్థానాల్లో పోటీచేస్తే 67 చోట్ల డిపాజిట్ గల్లంతు!

న్యూఢిల్లీ : గతంలో ఢిల్లీని పదిహేనేళ్ల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఇటీవలి ఎన్నికల్లో ఘోర పరాజయం మూటగట్టు కుంది. మొత్తం 70 నియోజకవర్గాల్లో అభ్యర్థులను బరిలోకి దింపగా.. కేవలం ముగ్గురికి మాత్రమే డిపాజిట్ దక్కింది. ఏకంగా 67 మంది కాంగ్రెస్ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. పార్టీ సీనియర్ షీలా దీక్షిత్ నేతృత్వంలో 1998 నుంచి మూడు టర్మ్ లు ఢిల్లీని కాంగ్రెస్ పార్టీ పాలించింది. 2013లో ఆమ్ ఆద్మీ పార్టీ ఎంట్రీతో ఢిల్లీలో కాంగ్రెస్ ప్రాభవం కోల్పోయింది. కేవలం ఎనిమిది సీట్లకు పరిమితమైంది. ఆ తర్వాత 2015 లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీచేసిన ఒక్క అభ్యర్థి కూడా గెలవలేదు. 2020 ఎన్నికలతో పాటు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఆ పార్టీ ఖాతా తెరవలేదు. వరుసగా మూడుసార్లు ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్.. ఆ తర్వాత వరుసగా మూడు అసెంబ్లీ ఎన్నికల్లోనూ సున్నాకే పరిమితమైంది. తాజా ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ మరింత దీనస్థితికి చేరుకుంది. పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థులకు కనీసం డిపాజిట్ కూడా దక్కలేదు. ఈ నెల 5న జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 70 నియోజకవర్గాల్లో మొత్తం 699 మంది అభ్యర్థులు పోటీపడగా.. 555 మంది అభ్యర్థులు డిపాజిట్ కోల్పోయారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 67 మంది ఉండడం గమనార్హం. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ అభ్యర్థులు ఇంత దారుణంగా ఓడిపోవడం అందర్నీ షాక్ కు గురిచేసింది. ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేపీ, జేడీయూ, ఎల్జేపీ తరఫున పోటీ చేసిన అభ్యర్థులంతా డిపాజిట్ దక్కించుకోవడం విశేషం. నియోజకవర్గంలో పోలైన ఓట్లలో కనీసం ఆరో వంతు ఓట్లు కూడా కాంగ్రెస్ అభ్యర్థులు దక్కించుకోలేకపోవడం కాంగ్రెస్ పార్టీ దీనస్థితిని వెల్లడిస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## రేవంత్ రెడ్డికి ఢిల్లీలో రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకడం లేదు: హరీశ్ రావు

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఏడాది అక్టోబర్ నుండి ఇప్పటి వరకు 11 సార్లు ఢిల్లీకి వెళ్లారని, కానీ ఢిల్లీలో రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకడం లేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి ఇక్కడ ఏం చేస్తున్నారో ఢిల్లీ పెద్దలకు అర్థమైందన్నారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకక ఆయన వెళుతున్నారు, వస్తున్నారని ఎద్దేవా చేశారు. "మీకు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకడం లేదట సర్" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మీడియా ప్రతినిధులు కూడా ప్రశ్నించారని వ్యాఖ్యానించారు. మీడియా ప్రతినిధుల ప్రశ్నకు, నాతో మాట్లాడారు చూడండంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఫోన్ తీసి చూపించారని, అలా ఫోన్ తీసి చూపించారంటే ఆయన పరువు పోయినట్లే అన్నారు. హైదరాబాద్‌లోని ధర్నాచౌక్‌లో తెలంగాణ గ్రామీణ వైద్యుల సమాఖ్య ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులు ధర్నాకు దిగారు. ఆర్ఎంపీ, పీఎంపీలపై మెడికల్ కౌన్సిల్ దాడులు ఆపాలని డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహించారు. తమకు శిక్షణా తరగతులు నిర్వహించాలన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి హాజరైన హరీశ్ రావు మాట్లాడుతూ, ఆర్ఎంపీ, పీఎంపీలపై వేధింపులు ఆపాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ఎంపీలను భయపెడుతోందని ఆరోపించారు. వారిపై ఉన్న అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి, విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్ఎంపీ, పీఎంపీలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## 'ప్రజాస్వామ్యంలోభౌతిక దాడులకు ఏ మాత్రం స్థానం లేదు'

మొదటి పేజి తరువాయి

వారు ఉన్నతస్థాయి పదవులను త్యజించి సనాతన ధర్మ పరిరక్షణకు అంకిత భావంతో సేవలు అందిస్తూ, భక్తులకు ఆధ్యాత్మిక మార్గద ర్శనం చేస్తూ ఉన్నతమైన ధార్మిక విలువలను పాటిస్తున్నారు. అటు వంటి గౌరవప్రదమైన అర్చక వృత్తిలో ఉన్న వ్యక్తిపై జరిగిన ఈ అమానుష దాడి నిందనీయం,బాధాకరం, దురదృష్టకరం. ప్రజా స్వామ్యంలో ఇలాంటి దౌర్జన్య చర్యలకు, బెదిరింపులకు, భౌతిక దాడులకు ఏ మాత్రం స్థానం లేదు. ఇది కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడి మాత్రమే కాకుండా, సనాతన ధర్మంపై జరిగిన దాడిగా భావించాలి. ఎలాంటి లాభాపేక్ష లేకుండా.. యువతకు, విద్యార్థులకు ఆధ్యాత్మిక దిశానిర్దేశం చేస్తున్న శ్రీ రంగరాజన్.. దేవాలయాలను, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే విషయంలో, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడే విషయంలో ముందువరసలో ఉన్నారు. దీన్ని సమాజంలోని ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలి. సంబంధిత అధికార యంత్రాంగం ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయాలని డిమాండ్ చేస్తున్నాను. బీజేపీ శ్రీ రంగరాజన్ గారికి అన్నిరకాలుగా అండగా నిలబడుతుంది మనవిచేస్తున్నాను' అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

**దాడి ఇలా..**

సీఐ పవన్‌కుమార్ కథనం ప్రకారం శుక్రవారం రంగరాజన్ ఇంటికి కొందరు వ్యక్తులు వచ్చారు. రామరాజ్య స్థాపన కోసం తమతో కలిసి పని చేయాలని, సైన్యాన్ని తయారు చేయాలని కోరారు. ఉగాది వరకు సమయం ఇస్తున్నామని, సహకరించకుంటే నిన్ను ఎవరూ కాపాడలేరని హెచ్చరించారు. రంగరాజన్ అంగీకరించకపోవడంతో వాగ్వాదం జరిగింది. దీంతో నిందితులు రంగరాజన్‌పై దాడికి పాల్పడ్డారు. సీసీ కెమెరా దృశ్యాల ఆధారంగా కేసు దర్యాప్తు జరిపామని, ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డిని ఆదివారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించామని వెల్లడించారు.

# మారుతున్న ప్రజల మూడ్ - చంద్రబాబు అనూహ్య నిర్ణయం..!!

మొదటి పేజి తరువాయి



ఏపీ, తెలంగాణ, ఢిల్లీలో భారీగా సంక్షేమ పథకాలు అందించిన పార్టీలనే ప్రజలు ఓడించారు. దీంతో, పబ్లిక్ మూడ్ ఎలా ఉందనే అంశం పై చంద్రబాబు ఫోకస్ చేసారు. దీనికి అనుగుణంగా ఇప్పుడు కీలక నిర్ణయాలు తీసుకునేందుకు సిద్దమయ్యారు.

బడ్జెట్ సమావేశాలు :- ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు అవుతోంది. అధికారంలోకి వచ్చిన తరువాత ఓట్ ఆన్ అకౌంట్ , జూలైలో చంద్రబాబు ప్రభుత్వం బడ్జెట్ లు ప్రవేశ పెట్టింది. ఇప్పుడు వచ్చే ఆర్ధిక సంవత్సరం 2025 - 26 పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు అసెంబ్లీ సమావేశాల నోటిఫికేషన్ జారీ అయింది. ఈ నెల 24 నుంచి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. తొలి రోజున గవర్నర్ ప్రసంగంతో సమావేశాలు మొదలవుతాయి. ఈ నెల 28న ప్రభుత్వం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టనుంది. జూన్ లో ప్రభుత్వం ఏర్పాటు తరువాత సూపర్ సిక్స్ హామీల్లో ఉచిత గ్యాస్ పథ కం అమల్లోకి తెచ్చారు. మిగిలిన పథకాలు వచ్చే ఆర్ధిక సంవత్సరంలో అమలుకు నిర్ణయించారు.

మారుతున్న లెక్కలు :- ఇందుకు అనుగుణంగా బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు పైన కసరత్తు జరుగుతోంది. ప్రతీ మహిళకు నెలకు రూ 1500 హామీ అమలు పైన ఇంకా నిర్ణయం తీసుకోలేదు. అయితే, పథకాల నిర్వహణ చేయాలంటే ఉన్న ఆర్ధిక ఇబ్బందులను చంద్రబాబు పదే పదే ప్రస్తావిస్తున్నారు. ఏపీలో జగన్ పూర్తిగా సంక్షేమ పథకాల కోసమే భారీగా నిధులు ఖర్చు చేసారు. తెలంగాణలో కేసీఆర్, ఢిల్లీలో కేజ్రీవాల్ సైతం ఇదే విధంగా సంక్షేమ పథకాలు కొనసాగించారు. కానీ, ఈ ముగ్గురు ఎన్నికల్లో ఓడిపోయారు. అంతగా పథకాలు అమలు చేసిన జగన్ ను ఓడించిన తరువాత.. సంక్షేమ పథకాల కోసం ఈ స్థాయిలో ఖర్చు అవసరమా అనే చర్చ రాజకీయంగా మొదలైంది.

కసరత్తు :- కానీ, ఇదే సమయంలో చంద్రబాబు పథకాల అమలు కష్టమైనా రాజకీయంగా తప్పదనే నిర్ణయాని కి వచ్చినట్లు తెలుస్తోంది. నాడు హామీల అమలులో పవన్ సైతం బాధ్యత తీసుకున్నారు. ఢిల్లీలో బీజేపీ సైతం భారీగా సంక్షేమ పథకాలకు హామీ ఇచ్చిన అంశాన్ని పార్టీ నేతలు గుర్తు చేస్తున్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయకపోతే జగన్ కు రాజకీయంగా వెంటాడే అవకాశం ఉందని టీడీపీ నేతలు భావిస్తున్నారు. దీంతో, సంక్షేమం దశల వారీగా అమలు చేస్తూ.. అదే సమయంలో అభివృ ద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలనే చర్చ సాగుతోంది. అయితే, ఆర్దికంగా ఉన్న ఇబ్బందులు సమస్యగా మారుతున్నాయి. దీంతో, ఈ సారి ప్రభుత్వం ప్రవేశ పెట్టే బడ్జెట్ లో కేటాయింపులు ఏ విధంగా ఉంటాయనేది.. రాజకీయంగా రాష్ట్రంలో ఆసక్తిని పెంచుతోంది.

# సోనియా పేరుతో ఓట్లు అడిగితే ఏం లాభమో చెప్పిన సీఎం రేవంత్

మొదటి పేజి తరువాయి



కాంగ్రెస్ అధినాయకత్వం మీద తనకున్న విధేయతను చాటేందుకు అస్సలు వెనుకాడరు. అందుకోసం తనను తాను తగ్గించుకోవటానికి సిద్ధపడుతుంటారు. తాజాగా అలాంటి తీరునే ప్రదర్శించిన ఆయన..రేవంత్ తెలివే తెలివి అన్న భావన కలిగేలా చేశారని చెప్పాలి. ఎన్నికల వేళలో.. తాము సోనియాగాంధీ పేరుతోనే ఓట్లు అడుగుతామని.. తన పేరుతో ఓట్లు అడిగితే జరిగే నష్టాన్ని భలేగా అభివర్ణించారు. అదే సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ పేరుతో బీజేపీ స్థానిక ఎన్నికల్లోనూ ఓట్లు అడుగుతుందంటూ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ప్రజలను జాతీయ నాయకుల పేరుతో ఓట్లు అడిగితే ఫలితం ఉంటుందన్న రేవంత్ వాదనను ఆయన మాటల్లో చూస్తే.. "సర్పంచ్ ఎన్నికల్లో కూడా బీజేపీ మోడీ పేరుతో ఓట్లు అడుగుతోంది. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి పేరుతో ఓట్లు అడిగితే.. ఓటరు అగ్రకులాన్ని చూస్తాడు. తాము బీసీలమని.. రేవంత్ కు ఎందుకు వేయాలని ప్రశ్నిస్తారు. అదే సోనియాగాంధీ పేరుతో ఓట్లు అడిగితే కులాన్ని పెద్దగా పట్టించుకోరు. మేం అసెంబ్లీ ఎన్నికల్లో సోనియా గాంధీ పేరుతోనే ఓట్లు అడిగాం. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాను గెలిపించాలని కోరాం' అంటూ చెప్పారు. సీఎం రేవంత్ మాటల్ని విన్నప్పుడు ఆయన గడుసుతనం కనిపిస్తుంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగిన వాతావరణం వేరు. ఆ సందర్భంగా కేసీఆర్ మీద కంటే కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మీద ఉన్న వ్యతిరేకత ఆ పార్టీ కొంపముంచింది. దీనికి తోడు కేసీఆర్ ఫ్యామిలీ మీద ఉన్న కోపం తప్పించి.. గులాబీ బాస్ కేసీఆర్ మీద వ్యతిరేకత పెద్దగా లేదనే చెప్పాలి. నిజానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అతి కొద్దిమందిని మార్చారే తప్పించి.. వ్యతిరేకత ఉన్న వారిని మార్చేసి.. కొత్త అభ్యర్థులను బరిలోకి దించి ఉంటే ఫలితం మరోలా ఉండేది. కానీ.. విజయం సాధించిన రేవంత్.. వేరే రాష్ట్రంలో జరిగిన కార్యక్రమంలో తమ పార్టీ విజయం వెనుక ఉన్న కారణం సోనియా అంటూ క్రెడిట్ మొత్తం ఆమె ఖాతాలో వేయటం ద్వారా.. తన విధేయతను జాతీయ స్థాయిలో చాటుకున్నారని చెప్పాలి. రేవంత్ పేరుతో ఓట్లు అడిగితే బీసీలు ఎందుకు ఓట్లు వేయాలని అడుగుతారంటూ కొత్త వాదనను వినిపించిన సీఎం తన వాదనలోలాజిక్ మిస్ అయ్యారు. రేవంత్ పేరుతో ఓట్లు అడిగితే.. బీసీలు ప్రశ్నిస్తారన్నప్పుడు.. సోనియా పేరుతో ఓట్లు అడిగితే.. విదేశీయురాలన్న ప్రశ్నను ఓటర్లు ఎందుకు లేవనెత్తరు? అన్న ప్రశ్నకు సీఎం రేవంత్ ఏమని బదులిస్తారు? 2014లో జరిగిన లోక్ సభ ఎన్నికల వేళలో సోనియాగాంధీ జాతీయతను తరచూ ప్రశ్నించటం ద్వారానే బీజేపీలబ్ధి పొందిన విషయాన్ని రేవంత్ మర్చిపోయారా? అన్నది ప్రశ్న. ఏమైనా.. పార్టీ పట్ల.. పార్టీ అధినాయకత్వం విషయంలో తనకున్న కమిట్ మెంట్ ఎంతన్న విషయాన్ని చాటి చెప్పటం ద్వారా.. రేవంత్ తన తెలివిని మరోసారి ప్రదర్శించారని మాత్రం చెప్పక తప్పదు.

## ట్రంప్ బాటలో... అక్రమ వలసదారుల యూకే ఉక్కుపాదం

ఢిల్లీ : అక్రమ వలసదారులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసింది. యూఎస్ ఎయిర్ ఫోర్స్ కు చెందిన విమానంలో తొలి విడతలో 104 మంది భారతీయులను వెనక్కి పంపించారు. ఇప్పుడు ట్రంప్ బాటలో యూకే కూడా పయనిస్తున్నట్టు అర్థమవుతోంది. తమ దేశంలోకి అక్రమంగా ప్రవేశించి ఉపాధి పొందుతున్న 600 మందికి పైగా వలసదారులను యూకేలో అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ... యూకేలో అక్రమ వలసలు పెరిగాయని చెప్పారు. చాలా మంది ఇక్కడ అక్రమంగా పనిచేస్తున్నారని తెలిపారు. చట్ట వ్యతిరేక వలసలకు ముగింపు పలుకుతామని చెప్పారు. గత ఏడాది జులైలో బ్రిటన్ లో లేబర్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచే కీర్ స్టార్మర్ ప్రభుత్వం బోర్డర్ సెక్యూరిటీపై దృష్టి సారించింది. ఈ ఏడాది జనవరిలో ఇమిగ్రేషన్ అధికారులు వందల మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేశారు. వీరంతో రెస్టారెంట్లు, బార్లు, కార్ వాషింగ్ కేంద్రాలు, ఇతర స్టోర్లలో పని చేస్తున్నారు. కొన్ని క్రిమినల్ గ్యాంగ్ లు ప్రమాదకర మార్గాల్లో వీరిని యూకేకు తీసుకొచ్చినట్టు అధికారులు తెలిపారు. కొందరు ఇంగ్లీష్ ఛానల్ ను ఈదుకుంటూ దేశంలోకి వచ్చినట్టు తేలిందని చెప్పారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాఫిక్ జామ్... 300 కి.మీ. మేర నిలిచిన వాహనాలు

న్యూఢిల్లీ : ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. ఆదివారం పెద్ద సంఖ్యలో జనం కుంభమేళాకు బయలుదేరడంతో ప్రయాగ్ రాజ్ వెళ్లే మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాఫిక్ జామ్ ఇదేనని, సుమారు 300 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయని అధికార వర్గాల సమాచారం. హైవేపై భారీ ట్రాఫిక్ జామ్ కారణంగా ముందుకు వెళ్లలేక, వెనక్కి తిరిగి రాలేక జనం అవస్థలు పడుతున్నారు. ఆకలిదప్పులతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంటల తరబడి ట్రాఫిక్ కదలడంలేదని, ప్రయాగ్ రాజ్ ఇంకా 300 కిలోమీటర్ల దూరం ఉందని ఓ వాహనదారుడు చెప్పారు. మరోవైపు, భక్తుల రద్దీ కారణంగా సంగం రైల్వే స్టేషన్ ను అధికారులు వచ్చే శుక్రవారం వరకు మూసివేశారు. యూపీ సర్కారు వైఫల్యం వల్లే కుంభమేళాకు వెళుతున్న భక్తులు అవస్థలు ఎదుర్కొంటున్నారని సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ ఆరోపించారు. హైవేపై ట్రాఫిక్ జామ్ వీడియోను షేర్ చేస్తూ... దీనికి సీఎం యోగి అసమర్థతే కారణమని మండిపడ్డారు. ట్రాఫిక్ జామ్ ను క్లియర్ చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుంభమేళా నిర్వహణలో యోగి ప్రభుత్వం విఫలమైందనే దానికి ఈ ట్రాఫిక్ జామే కారణమని అఖిలేశ్ చెప్పుకొచ్చారు. ప్రతిచోట వాహనాల రద్దీ నెలకొనడంతో భక్తులకు ఆహార ధాన్యాలు, కూరగాయలు, ఔషధాలు, పెట్రోల్, డీజిల్ వంటివి అందటంలేదని, ఆహారం, విశ్రాంతి లేక భక్తులు నీరసించిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## జగన్ అసెంబ్లీ రూల్స్ తెలుసుకుంటే బాగుంటుంది



అమరావతి : ఈ నెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, వైసీపీ నేతలు మాటలు వింతగా ఉన్నాయని విమర్శించారు. అసెంబ్లీలో చంద్రబాబుకు ఎంత సమయం ఇస్తారో, తనకూ అంత సమయం ఇవ్వాలని జగన్ అడుగుతున్నారని వెల్లడించారు. అసలు జగన్ కు ప్రతిపక్ష నేత హోదాయే లేదని అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. జగన్ అసెంబ్లీ నియమ నిబంధనలు తెలుసుకోవాలని హితవు పలికారు. ఎలాంటి అనుమతి లేకుండా 60 రోజులు అసెంబ్లీ రాకుండా ఉంటే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవచ్చని అయ్యన్న వెల్లడించారు. నిర్దిష్ట కారణం వల్ల అసెంబ్లీకి రాలేకపోతున్నాను అంటూ స్పీకర్ కు లేఖ ఇవ్వాలని... సభ్యుల లేఖలో సహేతుక కారణం ఉంటే స్పీకర్ అనుమతి ఇస్తారని వివరించారు. సభకు రాని సభ్యులు వ్యక్తిగతంగా లేఖలు ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. అలాగని, అసెంబ్లీ హాజరు జాబితాలో నకిలీ సంతకాలు పెట్టేందుకు కుదరదని స్పష్టం చేశారు. వైసీపీలో మిగతా ఎమ్మెల్యేలకు జగన్ మాట్లాడే అవకాశం ఇవ్వాలని, వారి నియోజకవర్గాల సమస్యలను చెప్పుకునే అవకాశం ఇవ్వాలని అయ్యన్న సూచించారు. సభకు వచ్చి సమస్యలపై మాట్లాడాలని జగన్ ను, వైసీపీ నేతలను కోరుతున్నానని తెలిపారు.

# జగన్ ఇంటిపై ప్రభుత్వ నిఘా.. వైసీపీ తప్పు చేసిందా?



పోలీసులు రెండు రోజుల క్రితం కోరారు. కానీ వైసీపీ స్పందించకపోవడంతో ప్రభుత్వమే మాజీ సీఎం ఇంటి చుట్టూ సీసీ కెమెరాలను అమర్చుతోంది. మాజీ సీఎం జగన్ భద్రతపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించిన వైసీపీ.. ప్రభుత్వం అడిగిన పుటేజీ ఇవ్వక తప్పుచేసిందా? అనే చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. వైసీపీ సీసీ పుటేజీ ఇవ్వకపోవడంతో అదే అదునుగా భావించిన ప్రభుత్వం తాడేపల్లి పోలీసుల ద్వారా జగన్ ఇల్లు, అటు వైపు వచ్చీపోయే రోడ్లపై ప్రత్యేక నిఘాకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసింది. ఈ కెమెరాలను తాడేపల్లి పోలీసు స్టేషన్ నుంచి ఆపరేట్ చేస్తారు. దీనివల్ల జగన్ ఇల్లు, వైసీపీ ఆఫీసుల్లో ఏం జరుగుతుంది? ఎవరెవరు వచ్చిపోతున్నారు? అన్న విషయం ఎప్పటికప్పుడు ప్రభుత్వం తెలుసుకునే వీలు కల్పించినట్లైందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ పరిణామం వల్ల ఇప్పటికిప్పుడు వైసీపీకి పెద్దగా నష్టం లేకపోయినా, భవిష్యత్ లో రాజకీయంగా ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయని పరిశీలకులు అంటున్నారు. వైసీపీ నేతలతో నిరంతరం టచ్ లో ఉండే నేతలు, ప్రభుత్వ వ్యతిరేకులను సులువుగా గుర్తించేలా ప్రభుత్వం జగన్ ఇంటి వద్ద ఉన్న సీసీ కెమెరాలను ఉపయోగించుకుంటుందని అభిప్రాయపడుతున్నారు. జగన్ భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్న వైసీపీ.. ఆఫీసు సీసీ కెమెరా పుటేజీని ఇస్తే ఈ పరిస్థితి తలెత్తే అవకాశం లేదని అంటున్నారు. ఏదైనా జగన్ ఇంటిపై నిఘాకు వైసీపీయే ప్రభుత్వానికి వీలు కల్పించిందనే టాక్ వినిపిస్తోంది. కొద్ది రోజుల క్రితం జగన్ ఇంటి పరిసరాల్లో ఎండిన గడ్డి తగలబడిన విషయం తెలిసిందే. ఈ గడ్డికి నిప్పు ఎవరు పెట్టారో గానీ, అక్కడ చెలరేగిన మంటలు రాజకీయంగా దుమారం రేపాయి. అధికార, ప్రతిపక్షాల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలకు దారితీశాయి. ఈ నేపథ్యంలోనే జగన్ భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ వైసీపీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ప్రమాదంపై దర్యాప్తులో భాగంగా పోలీసులు వైసీపీ కార్యాలయం వద్ద ఉన్న సీసీ పుటేజీని పరిశీలించాలని కోరారు. అయితే వైసీపీ స్పందించకపోవడంతో భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా సీసీ కెమెరాలు అమర్చుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డిని.....

## పలు కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేసిన నియోజకవర్గ ప్రజలు



కుత్బుల్లాపూర్, శుభోదయం న్యూస్ : ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలువురు డివిజన్లలోని కమిటీ సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని పలు శుభకార్యాలకు మరియు కల్యాణ పత్రికలు సంబంధించిన ఆహ్వాన పత్రికలను



అందజేసి ముఖ్య అతిథిగా పాల్గొనాలని కోరిన నియోజకవర్గ ప్రజలు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మన వ్యవస్థ కోసం.. చలో ఇందిరా పార్క్ హైదరాబాద్



పరకాల నియోజకవర్గం, శుభోదయం న్యూస్: మన హక్కుల కోసం మన జీవన భృతి కోసంమన హక్కుల మన వృత్తి ధర్మం సగవునంగా మన జీవన భృతి కోసం మన వృత్తి ధర్మం సగర్వంగా మనందరం మునుపటిలా నిర్వహించడం కోసం వృత్తిని కొనసాగించడం కోసం మనమందరం మునుపాటిలావృత్తిని కొనసాగించడం కోసం నీ తపన నీ ఆరాటం మీ తాపత్రయం కోసం నీ తపన మన బ్రతుకులు అలజడిని నీ ఆరాటం నీ తాపత్రయం కోసం సృష్టిస్తున్న వారి నివారించుటకై నిగ్గదీసి అడగాలని మీ వంతుగా మీ బాధ్యత ఏం చేస్తారో ఎలా నిరసన తెలియజేస్తారా రండిజై ఆర్.ఎం.పి జై జై పి.ఎం.పి

# ఘనంగా రాజేందర్ జన్మదిన వేడుకలు



వరంగల్ జిల్లా, (శుభోదయం న్యూస్): వరంగల్ నగర పరిధిలోని 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ తన జన్మదిన సందర్భంగా సోమవారం వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్ నాగరాజును హనుమాకొండ క్యాంప్ ఆఫీస్ లో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు ఈర్ల రాజేందర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుతూ కేకులు స్వీట్లు ద్వారా కాకుండా నిరుపేద కుటుంబాలకు అనాథ ఆశ్రమలకు అన్నదాన కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్. మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్. ఎస్టీ సెల్ డివిజన్ అధ్యక్షుడు పులిచేరి రాధాకృష్ణ. ఎస్సీ సెల్ గ్రామ డివిజన్ అధ్యక్షుడు పస్తం శంకర్. బాలాజీ నగర్ గ్రామ అధ్యక్షుడు కడెం కుమార్. సుందరయ్య నగర్ గ్రామ అధ్యక్షుడు త్రికోవెల శీను. ఇందిరమ్మ కాలనీ ఫేస్ వన్ గొలుసుల సంతోష్ ఎస్ ర్ నగర్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చర్ల స్టాలిన్ సీనియర్ నాయకులు కోగిల సుధాకర్ దస్రు నాయక్. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# శ్రీ విద్యాధరి క్షేత్రంలో కన్నుల పండుగగా వార్షికోత్సవ వేడుకలు



వర్గల్, మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) : ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో సోమవారం వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, అలంకరణ, చండీ హోమం తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని శ్రీ విద్యాధరి క్షేత్రంతో పాటు శ్రీ శనైశ్చర, శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర, శ్రీ సుబ్రహ్మణ్య, శ్రీ శంభు లింగేశ్వర ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్ చంద్రశేఖర శర్మ సిద్ధాంతి మాట్లాడుతూ ఆలయాలకు పుట్టినిల్లుగా వర్గల్ శంభుగిరి కొండలు విశేష ప్రాచుర్యం పొందినట్లు పేర్కొన్నారు. నిత్యం అమ్మవారి నామస్మరణతో మార్మోగుతుండగా, ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరుస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరిలో భగవన్నామస్మరణ, ఆధ్యాత్మిక చింతన అలవర్చడం తమ లక్ష్యమని అన్నారు. గత 34 ఏళ్లుగా శ్రీ విద్యాధరి అమ్మవారు భక్తుల పాలిట కొంగుబంగారంగా, చదువుల తల్లిగా, కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా ప్రసిద్ధి చెందగా, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు విశేష సేవనందిస్తూ తరిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు పొద్దుటూరి నరసింహారావు, దాచేపల్లి వెంకట కృష్ణారావు, బొమ్మిడాల సత్యనారాయణ, గంగా శ్రీనివాస్ గుప్త, ఇర్రి మల్లారెడ్డి, గంగిశెట్టి సుధాకర్ గుప్త, నూక బిక్షపతి గుప్త, రేణిగుంట శ్రీనివాస్ గుప్త, రంగయ్య గుప్త, దోసపాటి లక్ష్మణరావు గుప్త తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కుంభం విద్యసాగర్ రెడ్డి జన్మదిన వేడుకలు



వలిగొండ, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్ ):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ రామాలయ చైర్మన్ కుంభం విద్య సాగర్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మాజీ ఎంపీటీసీ వంగాల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో సన్మానించి కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రావి వేణుగోపాల్ రెడ్డి, కొంపల్లి మహేష్ గౌడ్, మారగోని విష్ణు గౌడ్,చరణ్ కుమార్,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయకుంటే తిరుగుబాటు తప్పదు : సంగిశెట్టి క్రిస్టఫర్

వలిగొండ, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్ ) : రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకుంటే తిరుగుబాటు తప్పదని టియుజెఏసి రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. ఆయన సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనేక పోరాటాలతోటి త్యాగాలతోటి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నప్పటికీ గత ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించినందున ఆ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపమని, అని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు న్యాయం చేస్తామని చెప్పడంతో ప్రభుత్వానికి మద్దతు తెలిపి అధికారంలో రావడానికి ఉద్యమకారుల కృషి ఎనలేనిదని,విషయాన్ని గుర్తించుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వం వచ్చి 14 నెలలు గడచినప్పటికీ నేటి వరకు ఆ ఊసే ఎత్తడం లేదని జూన్ రెండు వరకు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే తిరుగుబాటు తప్పదని ఆయనహెచ్చరించారు, ఈ కార్యక్రమంలో చేర్యాల సుగుణమ్మ గాజుల యాదగిరి పిట్టల విజయలక్ష్మి లింగయ్య నరసింహ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి పుంగనూరు ఆవును అందజేసిన భక్తుడు భానూరి కృష్ణ




శుభోదయం ప్రతినిధి శంకర్‌పల్లి: ఫిబ్రవరి 10: శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలిసిన 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సోమవారం మున్సిపల్ పరిధి బుల్కాపూర్ వార్డుకు చెందిన శివ భక్తుడు భానూరి కృష్ణ స్వామి వారికి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఆయన ఆలయానికి పుంగనూరు ఆవును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం భక్తులకు భానురి కృష్ణ అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదరాలి ఇల్లు దగ్ధం



మంగపేట, మండల రిపోర్టర్ తులసి (శుభోదయం న్యూస్ ): తిమ్మంపేట గ్రామానికి చెందిన గాంధెర్ల సమ్మక్క ఎస్సీ నేతకానివాడ లో ఈరోజు ఇల్లు కాలిపోవడం జరిగింది కట్టుబట్టలు తప్ప ఏమి మిగలలేదు ఆస్తి నష్టం రెండు లక్షల వరకు నష్టపోయారు ఊరిలో ఎవరు లేని సమయంలో ఎలా జరిగిందో తెలియదు కొంతమంది గ్రామస్తులు గమనించి పనికి వెళ్లిన వారికి సమాచారం ఇస్తే గ్రామస్తులు వారు అందరు కలిసి చుట్టుప్రక్కల ఉన్న ఇండ్ల నుండి నీరు తీసుకొచ్చి ఇంటి మీద పోయడం జరిగింది ఇల్లు పూర్తిస్థాయిలో కాలిపోయింది దయచేసి గవర్నమెంట్ చొరవ తీసుకొని పేదవారికి న్యాయం చేయగలరని మా యొక్క మనవి.

# నేతకాని కులానికి ప్రత్యేక కోటా మరియు కేటగిరి కేటాయించాలి



మంగపేట, మండల రిపోర్టర్ తులసి (శుభోదయం న్యూస్): ములుగు జిల్లా ఏటూరు నాగారంలో తెలంగాణ నేతకాని మహర్ కుల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేతకాని కుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు జాడి రాంబాబు గారి అధ్యక్షతన అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న ముఖ్య నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ కుల వర్గీకరణ చేయడం జరిగింది. ఈ కుల వర్గీకరణ మా నేతకానిలకు తీవ్ర అన్యాయం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఎస్సీ నేతకాని సామాజిక వర్గం 1,33,000 జనాభా ఉందని పేర్కొనడం జరిగింది. కానీ ఇది వాస్తవం కాదు. మా నేతకాని జనాభా ములుగు జిల్లాని ఉదాహరణగా తీసుకున్నట్లయితే మంగపేట మండలంలో 4000 జనాభా,ఏటూరు నాగారం మండలంలో 7000 జనాభా,కన్నాయిగూడెం మండలంలో 7000 జనాభా,వాజేడు మండలంలో 7000 జనాభా, నూగురు వెంకటాపురం మండలంలో 7000 జనాభా,తాడువాయి మండలంలో వెయ్యి జనాభా,గోవిందరావుపేట మండలంలో 700 జనాభా,ములుగు మండలంలో 400 జనాభా,ములుగు వెంకటాపురంలో 5000 జనాభా,సుమారుగా 40,000 జనాభా ఒక్క ములుగు జిల్లాలోనే ఉంది.అంటే ప్రభుత్వం ఒక్కసారి ఆలోచన చేయాలి.రాష్ట్రవ్యాప్తంగా మెజారిటీగా బెల్లంపల్లి నియోజకవర్గం, చెన్నూరు ,మందమర్రి,గోదావరిఖని,మంచిర్యాల,జగిత్యాల,భద్రాచలం,భద్రాద్రి కొత్తగూడెం,కాగజ్ నగర్ వివిధ ప్రాంతాలలో మొత్తం జనాభా 18 లక్షలు పైచిలుకే. దరిదాపు ఈ నేతకాని ప్రజలు గోదావరి పరివాహక ప్రాంతంలో నివసిస్తున్నారు.దీని పై ప్రభుత్వం మరొక సారి ఆలోచన చేసి, మా నేతకాని ప్రజానీకాన్ని రీ సర్వే చేసి మా నేతకాని సమాజానికి న్యాయం చేయగలరు. ఈ ఎస్సీ వర్గీకరణ మూడు విభాగాలు చేశారు దానిలో మా నేతకాని సామాజిక వర్గాన్ని మూడవ కేటగిరీలో చేర్చడం వలన పూర్తి స్థాయిలో మా నేతకాన్ని ప్రజలు అన్యాయాన్ని ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుంది.మూడో కేటగిరీలోకి చేర్చడం వలన మా నేతకాని సమాజానికి అభివృద్ధి గాని,సంక్షేమ ఫలాలు కానీ అందే అవకాశం లేదు.కావున నేతకాని కులానికి ప్రత్యేకమైనటువంటి ఒక కేటగిరీని కల్పించండి.అప్పుడు వారికి న్యాయం జరుగుతుంది తప్ప ఇప్పుడు చేసినటువంటి వర్గీకరణను అలానే ఉంచినట్లయితే తీవ్ర నష్టానికి గురి కావడం జరుగుతుంది.పూర్తి స్థాయిలో దీనిపై ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి మా నేతకాని జనాభాకి తగ్గట్టు వారికి రిజర్వేషన్లు కల్పించి,తగు న్యాయం చేయగలరని,అదే విధంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా మా నేతకాని సమాజానికి రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ప్రత్యేక కార్పొరేషన్ ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఇట్టి హామీని ప్రభుత్వం తక్షణమే మాకు మంజూరు చేసి,మా నేతకానిలా పక్షాన నిలబడి మాకు న్యాయం చేయండి అని ప్రభుత్వాన్ని డిమాండు చెయ్యడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు బక్కయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షులు డిగొండ కాంతారావు,రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు కుమ్మరి చంద్రబాబు, రాష్ట్ర నాయకులు కొండగొలర్ల పోచయ్య,ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి రాంబాబు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీకాంత్,జిల్లా సోషల్ మీడియా ఇంచార్జు జాడి బోజరావు, బసారికరి నాగార్జున్, జిల్లా నాయకులు సునరికని శ్రీరాములు,జనగం చెన్నేశ్వర్ రావు,కుమ్మరి వెంకట్, కావిరి రాంబాబు, సోదరి వెంకటేష్, కుమ్మరి సంతోష్, జాడి నరేష్, బెడిక లక్ష్మయ్య మరియు వివిధ మండలాల నేతకానీ కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు....

## గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ



ఎల్లారెడ్డి, శుభోదయం న్యూస్ : ఎల్లారెడ్డి మండలం లోని తిమ్మాపూర్ తండలో గౌరవ ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ తిమ్మాపూర్ తండ ప్రజలతో తండ సమస్యల గూర్చి చర్చించడం జరిగింది..ఈ సందర్భంగా తండా వాసులు మాట్లాడుతూ తండాలో ప్రధాన సమస్య అయినటువంటి సి సి రోడ్లు, డ్రైనేజీలు మరియు విద్యుత్ స్తంభాలు అవసరం ఉన్నాయని తెలియజేయడమైనది...విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ గౌరవ ఎమ్మెల్యే ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది..అలాగే సేవాలాల్ మహారాజ్ టెంపుల్ దగ్గర లైట్స్ కావాలని చెప్పడంతో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ తన సొంత డబ్బులతో సేవాలాల్ మహారాజ్ టెంపుల్ దగ్గర విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయించారు... మరియు త్వరలో దానికి సంబంధించిన హైమాస్ లైట్స్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు...ఈ సందర్భంగా తండావాసులు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి గారికి మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ గారికి శాలువాతో సత్కరించారు...వీరితో పాటు మాజీ జడ్పీటీసీ సామేల్, బిక్కనూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సంజీవరెడ్డి, సొసైటీ డైరెక్టర్ చెన్నంగారి సుఖేందర్ రెడ్డి, తిమ్మాపూర్ గ్రామ అధ్యక్షుల నర్సింలు, గంగారం, సాయిబాబు, మాజీ సర్పంచ్ రవీందర్, తాక్రే నాయక్, ఉపసర్పంచ్ గోపాల్, నర్సింలు తిమ్మాపూర్ తండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రకాష్, మాజీ డి.ఎస్.పి తవారియా, లక్ష్మణ్, నర్సింలు, సుందర్, రాజు, హేమ్లు నాయక్, కైలాస్, పీర్య, రవి, సంతోష్, రాజు, సక్కు, చందర్, బాలు, విష్ణు, రాకేష్, ప్రకాష్, జీవన్, ఆకాష్, గణేష్, రెడ్డి, భాస్కర్, చిన్న, సాగర్ ప్రక్ష్ రాజ్ అంగీత్ రాజు , దరావత్ రాజు, బాల్సింగ్ శ్రావణ్ కుమార్, సుభాష్ తదితరులున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం




ఎల్లారెడ్డి, శుభోదయం న్యూస్ : పట్టభద్రుల మరియు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు ఎల్లారెడ్డి టౌన్ కేంద్రంలో మరియు గండి మాసంపేట. గ్రామంలో గల ఎమ్మెల్సీ ఓటర్లును లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును మన బీజేపీ అభ్యర్థులకే వేసి గెలిపించాలని కోరడం జరిగింది.ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ఎన్నికల ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి హైమావతి రెడ్డిగారు,స్టేట్ కౌన్సిలింగ్ నెంబర్




మర్రి బాలకిషన్ మండల టౌన్ ప్రెసిడెంట్ రాజేష్ బీజేపీ ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడు పెద్దెడ్ల నర్సింలు సర్పంచ్ దేవేందర్ ఎంపీపీ నక్క గంగాధర్ ఎల్లారెడ్డి టౌన్ మహిళా మోర్చ అధ్యక్షురాలు ఎం సుజాత ప్రధాన కార్యదర్శి పికె నరేష్ మర్రి బాలయ్య మరియు. సతిష్ పందరి గణేష్ గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి నరేష్ మరియు బీజేపీ నాయకులు పాల్గొనడం జరిగింది.కరీంనగర్-నిజామాబాదు-అదిలాబాద్-మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా బిజెపి అభ్యర్థి శ్రీ డా. అంజి రెడ్డి చిన్నమైల్ అన్న గారి గెలుపు కొరకు ఎల్లారెడ్ నియోజకవర్గం

# బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు




బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): బాన్సువాడ నియోజకవర్గం ఎంఎల్ఏ మాజీ స్పీకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు తన 76 వ పుట్టిన రోజు సందర్భంగా బాన్సువాడ లోని నివాసం వద్ద కుమారుడు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి మరియు బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి..కుమారుడు భాస్కర్ రెడ్డి తండ్రి కి కేకు తినిపించి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా పోచారం పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర అగ్రోస్ కాసుల బాలరాజు,అనంతరం తెలంగాణ తిరుమల దేవస్థానం బీర్కూర్ లో పుట్టిన రోజు సందర్భంగా శ్రీవారిని దర్శించుకున్న అనంతరం బీర్కూరు మండల నాయకులు మరియు అభిమానుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు నాయకులు మియ్యాపురం శశికాంత్ కేకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీలు రఘు, విజయ్ ప్రకాష్, ఎంపీటీసీ సందీప్,మద్ధినేని నాగేశ్వరావు దుంపల రాజు కొరిమే రఘు,శంకర్, లయక్ ,హైమధ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచారం జన్మదిన వేడుకలు



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): అంబరాన్నంటిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలురాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు , మాజీ డీసీసీబీ ఛైర్మెన్ పోచారం భాస్కర్ రెడ్డి, మరియు నియోజకవర్గ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు,అభిమానులతో కలిసి జన్మధినాన్ని జరుపుకున్న పోచారం.తన జన్మదినం సందర్భంగా ఇష్ట దైవం బీర్కూరు మండలం తిమ్మాపూర్ శివారులోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా పోచారం గారిని అక్షింతలతో ఆశీర్వదించిన పండితులు.అనంతరం వర్ని మండలం కునీపూర్ గ్రామంలో శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ హంపీ విరూపాక్ష విద్యారణ్య భారతి మహా స్వామి వారు మరియు శ్రీ పిట్ల కృష్ణ మహరాజ్ స్వామి గార్లతో కలిసి పాల్గొన్నారుఅనంతరం వర్ని మండల కేంద్రంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి అభిమానులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారునసురుల్లాబాద్ మండల కేంద్రంలో స్థానిక నాయకులు, అభిమానులు ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకలలో కేక్ కట్ చేశారుతదుపరి బాన్సువాడ పట్టణంలోని తన పుట్టినరోజు పురస్కరించుకుని మొక్కను నాటి, నివాసం వద్ద స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన బారీ కేక్ ను కట్ చేశారు.ఈసందర్భంగా బాన్సువాడ మరియు వర్ని మండల కేంద్రాలలో అభిమానులు ఏర్పాటు చేసిన రక్తధాన శిభిరాన్ని ప్రారంభించి, దాతలను అభినందించారు.

## గంగమ్మ గుడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ



ఎల్లారెడ్డి, శుభోదయం న్యూస్ : ఎల్లారెడ్డి మండలం తిమ్మారెడ్డి గ్రామంలోని గంగమ్మ గుడిలో విగ్రహాన్ని ప్రతిష్ఠించారు....ఈ కార్యక్రమంలో ఆహ్వానం మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణలి హాజరయ్యారు...వీరితో పాటు మాజీ జెడ్పిటిసి సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గాంధారి మండల యువ నాయకులు సర్ధార్ సింగ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కిష్టయ్య, బెస్త నారాయణ, బెస్త కాశీరాం, బెస్త చిన్నమ్మయ్య, బెస్త హనుమాన్లు, బెస్త కాశీరాం, చిలక నర్సింలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డి, బెస్త పోచయ్య తదితరులు పాల్గొన్నారు..

## జిల్లా స్థాయి భౌతిక రసాయన టాలెంట్ టెస్ట్



మెదక్ జిల్లా హనుమాద్రి బాలాగౌడ్ (శుభోదయం న్యూస్ ): ఈ రోజు మెదక్ లో జరిగిన జిల్లా స్థాయి భౌతిక రసాయన టాలెంట్ టెస్ట్ నందు జిల్లా స్థాయి లో మూడవ బహుమతి (3ర్డ్ ప్రైజ్ ), జెగ్గ శ్రీచరణ్, పదవతరగతి గెలుపొందినారు. జిల్లా విద్యాశాధికారి, కే. రాధాకిషన్ చేతులమీదుగా బహుమతి పొందడం జరిగింది.జిల్లా స్థాయిలో గెలుపొందిన విద్యార్థికి అభినందనలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య మరియు పాఠశాల సిబ్బంది తెలియ జేశారు. ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులు వెంకటస్వామి, చార్లెస్, అమూల్య మేడం గారాలను అభినందించినారు.

## పంట పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి.



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):- కామారెడ్డి బీర్కూరు మండల కేంద్రంలో పర్యటించిన జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, ఏడీఏ అరుణ, ఎంఏవో కార్తీక్, ఏఈవోలు, రైతులతో కలిసి దామరంచ, రైతునగర్, కొల్లూరు శివారులో వరి పొలాలను సందర్శించి సాగునీటికి సంబంధించిన రైతుల సమస్యలను ఆలకించి సమస్యల పరిష్కారానికి ఇరిగేషన్ అధికారులతో చర్చించి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతాం



మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు తుమ్మ గణేష్ వర్గల్ మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) : స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతమని మండల్ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు తుమ్మ గణేష్ అన్నారు గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని ప్రభుత్వాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలదీయాలని పిలుపునిచ్చారు ఆయన సోమవారం నాడు వర్గల్ మండల కేంద్రంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ గత ఎన్నికల ముందు కల్లబొల్లి మాటలు చెప్పి గద్దెనెక్కిన ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని గతంలో కాంగ్రెస్ టిడిపి అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయ ట్రాన్సర్మర్లు కాలిపోతే మరమ్మతులకు రైతులు రోజుల తరబడి లైన్లో నిలబడి తెచ్చుకునే రోజులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు లో వోల్టేజ్ వల్ల రైతుల మోటర్లు కాలిపోతున్నాయని బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల కష్టాలు తెలుసుకున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్ అందించి అవసరం ఉన్న దగ్గర వ్యవసాయానికి సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసి రైతులను ఆదుకున్న ఘనత చంద్రశేఖర రావుకు దక్కిందని అన్నారు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు 15 సంవత్సరాలు వెనుకబడిపోయారని అన్నారు కాంగ్రెస్ పాలనలో ఎంతోమంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని రైతుబంధు రాక ఇబ్బంది పడి రైతు వ్యవసాయానికి దూరమవుతున్నారు గత ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి పింఛన్లు ఒంటరి మహిళ పెన్షన్లు వికలాంగుల పెన్షన్లు వృద్యాప పెన్షన్లు రైతు బీమా రైతు బంధు సకాలంలో అందించి రైతులను ప్రజలను ఆదుకున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారంలోకి వచ్చిందన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలను నమ్మకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో మోసపోవద్దన్నారు బీఆర్ఎస్ బలపరిచిన పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి అధికార కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని అన్నారు

## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అండగా మైనంపల్లి హన్మంతన్న



వర్గల్ మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) సింగాయపల్లి గ్రామంలో సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శెట్టిపల్లి అనిల్ రెడ్డి పెదనాన్న గత 4 రోజుల క్రితం మరణించడంతో సోమవారం కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు కుటుంబనికి మేము అండగా ఉంటామని హన్మంతరావు ,బండారు శ్రీకాంత్ రావు హామీ ఇచ్చారు రు కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి,చిటుకుల మహిపాల్ రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి నాయిని యాదగిరి, గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి,బంగారు రెడ్డి,హన్మంత రెడ్డి,రెడ్డమైన లింగం,సట్టాగౌడ్,తూంకుంట విష్ణు రెడ్డి,పిట్ల రాజు,రాజశేఖర్ రెడ్డి,జానీ,ప్రవీణ్,సల్మాన్,విష్ణు,శ్రవణ్,మహబూబ్,వెంకటేష్,ప్రశాంత్,స్వామి తదితరులున్నారు

## భద్రాచల దేవస్థానంలో రామకోటి రామరాజు స్థానం అమోఘం 250కిలోల గోటి తలంబ్రాలు ఇవ్వడం గజ్వేల్ కి గర్వకారణం ఎఫ్డిసి మాజీ చైర్మన్ బూర్గుపల్లి ప్రతాప్ రెడ్డి



వర్గల్ మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) :భద్రాచల దేవస్థాన గోటి తలంబ్రాల్లో దీక్షలో తెలంగాణ నుండి మన గజ్వేల్ లోని రామకోటి సంస్థకు ముచ్చటగా మూడో సారి అవకాశం ఇవ్వడం గర్వ కారణంఅని తెలంగాణ రాష్ట్ర మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు సోమవారం నాడు శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు ఎఫ్డిసి మాజీ చైర్మన్ బూర్గుపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రామకోటి రామరాజు గత 26సంవత్సరాల సేవను గ్రహించిన భద్రాచల దేవస్థానం సీతారాముల కళ్యాణంలో ఉపయోగించే గోటి తలంబ్రాల బాధ్యతను అప్పగించడం అభినందనీయం అన్నారు. గత 2సంవత్సరాలు ఒకసారి 20కిలోలు, ఇంకోసారి 150కిలోలు ఇవ్వగా ఈసారి ఏకంగా 250కిలోలు ఇవ్వడం భద్రాచల దేవస్థానం వారు రామకోటి రామరాజు మీద ఉన్న భక్తిని చూపిస్తుందన్నారు.అనంతరం మాజీ గడా ఆఫీసర్ ముత్యంరెడ్డి మాట్లాడుతూ రామకోటి రామరాజు నిర్వీరామంగా చేస్తున్న రామభక్తి అమోఘం అని కొనియాడారు.

## గజ్వేల్ పట్టణంలో ఎస్ ఆర్ షాపింగ్ మాల్ ని ప్రారంభించిన మైనంపల్లి హనుమంతరావు, శ్రీకాంత్ రావు




వర్గల్ మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): గజ్వేల్ పట్టణంలో నీ మార్కెట్ రోడ్ లో ఎస్ ఆర్ షాపింగ్ మాల్ ను మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ప్రారంభించారు మైనంపల్లి హనుమంతరావు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ ఎస్ ఆర్ షాపింగ్ మాల్ గజ్వేల్ పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన వస్త్రాలు తక్కువ ధరల కు విక్రయించి వారి ఆదర అభిమానాలు పొందాలని యజమాన్యానికి సూచించారు. అలాగే గజ్వేల్ పట్టణ పరిసర ప్రాంత ప్రజలు ఎస్సార్ షాపింగ్ మాల్ నీ దర్శించి వస్త్రాలు కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎస్ ఆర్ షాపింగ్ మాల్ యజమాని జయాల వేణుగోపాల్, పిసిసి అధికార ప్రతినిధి నాయిని యాదగిరి, గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, లీగల్ సెల్ నాయకులు గోపాలరావు, గజ్వేల్ టౌన్ అధ్యక్షులు మొనగారి రాజ, ఏటిగడ్డ కిష్టాపూర్ డాక్టర్ నాయిని శ్రీనివాస్ ప్రజలు పాల్గొన్నారు

## కరీంనగర్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ డా. వూట్కూరి నరేందర్ రెడ్డి గారి నామినేషన్ భారీ ర్యాలీ






రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) కరీంనగర్ జిల్లా కేంద్రంలో సోమవారం రోజున మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి "అల్ఫోర్స్" డా.వూట్కూరి నరేందర్ రెడ్డి గారి నామినేషన్ ర్యాలీలో టిపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్,జూపల్లి కృష్ణారావు, కొండాసురేఖ,సీతక్క,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గార్లతో గౌరవఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లతో కలసి పాల్గొనడంజరిగింది.ముందుగా ఎమ్మెల్యే విజయరమణా రావు గారికి పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి "అల్ఫోర్స్" డా.వూట్కూరి



నరేందర్ రెడ్డి గారు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు శ్రీ గడ్డం వంశీకృష్ణ గారి జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్)ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం రోజున పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ గడ్డం వంశీకృష్ణ గారి జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజవర్గ శాసనసభ్యులు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ అధ్యక్షులు, నాయకులు, తదితరులు ఉన్నారు.

## శుభకార్యానికి హాజరైన పోచారం భాస్కర్ రెడ్డి



బీర్కూర్, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):- బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండల కేంద్రం మున్నూరుకాపు సంఘంలో బీర్కూర్ మండల ఈనాడు విలేకరు శ్రీ కిరణ్ కుమార్ గారి కుమార్తెల నూతన వస్త్రధారణ మహోత్సవానికి లౌకిక - ప్రహర్షిణి లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి గారు ఈ కార్యక్రమం లో ఎఎంసి వైస్ చైర్మన్ రాములు మాజీ ఎంపీపీ రఘు,మియ్యాపురం శశి కాంత్, సందీప్ పటేల్,గంగాధర్,జర్నలిస్టు గంగన్న నాయకులు,ప్రజాప్రతినిధులు పోచారం భాస్కర్ రెడ్డి గారి వెంట ఉన్నారు

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం

### పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. నరేందర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్




రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) కరీంనగర్ లో నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారితో పాటు మంత్రులు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవ శ్రీ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా ఎన్నికలు జరుగుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాల పట్ల అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ




పథకాలు వచ్చి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు మరోసారి కాంగ్రెస్ పార్టీనిఆశీర్వదించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలు ప్రభుత్వంపై విశ్వాసంతో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోని యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడంలో పెద్దపీట వేశామని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోరాష్ట్రం అభివృద్ధిలో ముందుకుసాగుతున్నదని అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ఓటర్లను కోరుతున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## నామినేషన్ పత్రాలను కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు అందజేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోకల నాగయ్య




గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) కరీంనగర్ కలెక్టర్ లో సోమవారం రోజున పట్టుభద్రుల ఎమ్మెల్సీ నామినేషన్ పత్రాలను జిల్లా కలెక్టర్ కి అందజేసిన స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి పోకల నాగయ్యతో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్ అందజేయడం జరిగింది. కార్యక్రమంలో పెరిక సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ డిఎల్ఎఫ్ జిల్లా బాధ్యులు రాష్ట్ర బాధ్యులు సదానందం రాజు గఫూర్ సత్యనారాయణ రాజు మధుకర్ పైడిపల్లి వెంకట్ చెరుకుపల్లి రాజిరెడ్డి పత్తి రాజిరెడ్డి అంజి బాబు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ గారి జన్మదిన వేడుకలు మాలమహానాడు యువజన సంఘం జాతీయ నాయకులు మగ్గిడి దీపక్ ఆధ్వర్యంలో



గోదావరిఖని టౌన్ రిపోర్టర్– సురేష్,(శుభోదయం న్యూస్) పెద్దపల్లి ఎంపి శ్రీ గడ్డం వంశీ కృష్ణ గారి జన్మదినం సందర్భంగా అమ్మ పరీవార్ ఆశ్రమం లో ఘనంగా పుట్టినరోజు వేడుకలు మాల మహానాడు



ఆధ్వర్యంలో జరిగాయి.మాల మహానాడు యువజన సంఘం జాతీయ నాయకులు మగ్గిడి దీపక్ గారి అధ్యక్షణ జరిగిన ఈ కార్యక్రమంలో గుమ్మడి కుమార స్వామి గారు ముఖ్య అతిథిగా పాల్గొని ఎంపి గడ్డం వంశి కృష్ణ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, కాక కుటుంబం దేశానికి మరియు తెలంగాణకు చేసిన సేవా గుర్తుచేసారు.ఈ కార్యక్రమంలో మహిళా రాష్ట్ర నాయకురాలు గంట భవిత ఆశ్రమం నిర్వాహకులతో పాటు రాజు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## "మీ కోసం" కార్యక్రమంలో అర్జీల స్వీకరణ!



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- టంగుటూరు మండల తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం 'మీ కోసం' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మండల తహసిల్దార్ జి ఆంజనేయులు ఐసిడిఎస్ అధికారి జి జ్యోతి పాల్గొనడం జరిగింది. మండల పరిధిలోని ఎం నిడమనూరు కారుమంచి కొణిజేడు గ్రామాల నుండి ఒక్కొక్క అర్జీని అర్జీదారుల నుండి స్వీకరించడం జరిగిందని సంబంధిత అధికారులు తెలిపారు.

## వైభవంగా వరసిద్ధి వినాయక ఆలయ వార్షికోత్సవం



రెంటచింతల, మండల రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : మండలంలోని పాల్వాయి జంక్షన్లో గల వరసిద్ధి వినాయక ఆలయ 20వ వార్షికోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణమంతా సందడిని తలపించింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేకువజాము నుంచే స్వామివారికి ఆలయ



అర్చకులు గణపతి శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించిన పంచామృత అభిషేకాలు, గణపతి పూజ, పుణ్యాహవాచనం, శాంతి హెూమం, లక్ష్మీ గణపతి, నవగ్రహ హెూమాలు, పూర్ణాహుతి వంటి కార్యక్రమాలు గణనీయంగా హాజరైన భక్తుల నడుమ వైభవోపేతంగా జరిగాయి. వేద మంత్రోచ్ఛారణలతో దేవతామూర్తుల కల్యాణం కనులపండువగా సాగింది. కాగా ఆలయ వార్షికోత్సవానికి నియోజవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేయగా అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ ఛైర్మన్ పాశం లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని పాల్వాయి గ్రామ టీడీపీ నేత మందలపు హనిమిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. వార్షికోత్సవానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి రాజశేఖరం నామినేషన్ పర్వానికి తరలివచ్చిన జనసంద్రం



ఏలూరు, శుభోదయం న్యూస్ : కూటమి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం నామినేషన్ పర్వానికి చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ గారి నేతృత్వంలో 200 పైగా వాహనాలలో వేలాదిమంది కూటమిపార్టీల నేతలు, కార్యకర్తలు మద్దతుగా తరలివచ్చారు.సోమవారం ఏలూరులో నామినేషన్ వేయబోతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరం విజయాన్ని కాంక్షిస్తూ స్వచ్ఛందంగా పెద్ద



ఎత్తున కార్లలో తరలివచ్చిన నేతలతో చింతలపూడి–ఏలూరు రోడ్డు కిక్కిరిసిపోయింది. కిలోమీటర్ల కొద్ది సాగిన కార్ల కాన్వాయ్ ఆకర్షణీయంగా నిలిచింది.నాలుగు మండలాల నుండి అశేషంగా తరలివచ్చిన కూటమి నాయకులు, కార్యకర్తలు వంగూరు అడ్డరోడ్డు వద్ద నుండి భారీ ర్యాలీగా బయలుదేరి జిల్లా పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు.అక్కడనుండి ప్రదర్శనగా వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, నాయకులతో ర్యాలీగా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని నామినేషన్ దాఖలు చేశారు.పార్టీ ఆదేశాల మేరకు సమాచారాన్ని అందుకొని పెద్ద ఎత్తున తరలి వచ్చిన కేడర్ ను ఎమ్మెల్యే రోషన్ కుమార్ అభినందించారు.

## అనాధ మృతదేహానికి అంత్యక్రియల కార్యక్రమం



యాడికి, ఫిబ్రవరి 10 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్ ) : మండల కేంద్రంలో గత ఐదు సంవత్సరాలుగా స్వచ్ఛందంగా తమ సేవలు అందిస్తున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారు సోమవారం అనాథ మృతదేహానికి అంత్యక్రియల కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. వివరాల మేరకు కొలిమిగుండ్ల మండలం పెద్దయంతర్ల గ్రామంలో గంగమ్మ గుడి వద్ద గత 22 సంవత్సరాలుగా గుడ్డి పెద్దక్క అనే ఆమె యాచన చేస్తూ జీవిస్తుండేది. గత పది రోజులుగా ఆమె అనారోగ్యంగా ఉండడంతో చుట్టుపక్కల స్థానికులు పాలు మజ్జిగ అందజేస్తూ చూసుకోవడం జరిగింది. ఈ క్రమంలో ఆమె సోమవారం రాత్రి మరణించడం జరిగింది. పెద్దయంతర్ల సర్పంచ్ సిరియపు రెడ్డి వెంకటేశ్వర రెడ్డి యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ మరియు వేడుకాపుర ఫౌండేషన్ వారికి సమాచారం ఇవ్వడం జరిగింది. సమాచారం తెలుసుకున్న వెంటనే ఫౌండేషన్ సభ్యులు యాడికి నుంచి పెద్దయేంతర్ల గ్రామానికి వెళ్లి గుడ్డి పెద్దక్క అంత్యక్రియలను పూర్తి చేయడం జరిగింది. ఈ అంత్యక్రియల కార్యక్రమానికి వైకుంఠ రథం మానవతా స్వచ్ఛంద సంస్థ పేరుసోముల వారు ఉచితంగా పంపించడం జరిగింది. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు చందగాని ధృవ నారాయణ, ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ, సెక్రటరీ ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, సభ్యులు సాయివరపు నాగరాజు,కావలి సుధాకర్ పాల్గొనడం జరిగింది.

## సైబర్ క్రైమ్ సైబర్ నేరాల పైన అవగాహన కల్పించిన యాడికి పోలీసులు



యాడికి ఫిబ్రవరి 10 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( శుభోదయం న్యూస్ ) : మండలంలోని గుత్తిరోడ్డులో గల వాగ్దేవి డిగ్రీ కళాశాలలో యాడికి పోలీసులు సోమవారం సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్, తాడపత్రి డిఎస్పి రోహిత్ కుమార్ చౌదరి ఉత్తర్వుల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న సైబర్ నేరాలు , డిజిటల్ అరెస్ట్, ఫేక్ లోన్ యాప్స్, ఫేక్ లోన్ యాప్స్, ఫైల్ లింక్స్, షేర్



మార్కెట్ మోసాలు, కొరియర్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, గుర్తుతెలియని వ్యక్తుల ద్వారా వచ్చే వీడియో కాల్స్, ఆర్థిక నేరాలు మొదలగు వాటి మీద యువతకు అవగాహన కల్పించి సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండేందుకు ప్రజలను చైతన్యవంతులుగా చేయడానికి "సైబర్ వాలంటీర్లు" గా విద్యార్థులు రిజిస్టర్ చేసుకోవాలని సైబర్ వాలంటరీగా ఏ విధంగా జాయిన్ కావాలి అనే విషయాల మీద విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని యాడికి సీఐ ఎం.ఈరన్న తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాడికి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏఎస్ఐ వెంకటేశ్వర్లు కానిస్టేబుల్ షాషు, రామంజి ,వాగ్దేవి కళాశాల లెక్చరర్లు, డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్ పంపిణీ...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ):మండలంలోని అన్ని గ్రామాలలోనే ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాలలో ఉండే విద్యార్థుల అందరికీ సోమవారము వైద్య సిబ్బంది ఆల్బెండజల టాబ్లెట్లు ను పంపిణీ చేశారు ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో విశ్వ మోహన్, వైద్య అధికారులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ ,డాక్టర్ ప్రతిమ, డాక్టర్ హరిత లు ప్రారంభించారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఆల్బెండజల టాబ్లెట్లు వేయడం వల్ల రక్తహీనత నుండి బయటపడతారని, అలాగే కడుపులో ఉండే నూలు పురుగులు కూడా బయటకు రావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ సరస్వతి, సూపర్వైజర్లు బండయ్య ,వెంకటరమణయ్య, నాగమ్మ ,ఏఎన్ఎం శ్రీదేవి, హెల్త్ కార్యదర్శులు శ్రీదేవి, మహాలక్ష్మి, విజయలక్ష్మి, దీప, రోజా, మేరీ కుమారి, విశాలాక్షి, నాగేంద్రమ్మ, దేవి, నాగవేణి, పుష్పలత, శాంతి, అంజలి, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు,అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## రాతన గ్రామంలో రైతులకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియ ప్రారంభం..



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోనే రాతన గ్రామ సచివాలయంలో సోమవారం రైతులకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని పత్తికొండ సబ్ డివిజన్ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఆఫీసర్ ఏ. మోహన్ విజయ్ కుమార్ , మండల వ్యవసాయ అధికారి జీకే. పవన్ కుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇచ్చేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది అన్నారు. వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు.ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుందన్నారు. అందువల్ల రైతులు ఆధార్ కార్డు,ఆధార్ అనుసంధారిక ఫోన్ నెంబర్, భూమి పట్టాదారు పాస్ బుక్,తీసుకొని గ్రామంలో రైతు సేవా సిబ్బందిని కలిసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మల్లేశు, ఎంపీఈఓ మల్లేశ్వరి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కూలీల కు ఉపాధి పనులు కల్పించాలని సిపిఎం ధర్నా... సిపిఎం మండల కన్వీనర్ శ్రీరాములు....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ):మండలంలోని వ్యవసాయ కూలీల కు ఉపాధి హామీ పనులు కల్పించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారము వ్యవసాయ కూలీలు ఉపాధి హామీ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ ప్రస్తుతము వ్యవసాయ పనులు పూర్తయినందున చాలామంది వ్యవసాయ కూలీలు జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని అన్నారు. ప్రస్తుతం మండలంలో 10 గ్రామ పంచాయతీలలో కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించడం లేదన్నారు. అందువల్ల తక్షణమే అ గ్రామాలలో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని అన్నారు. అలాగే ఉపాధి పనులకు వెళ్లి పనులు చేసిన కూలీలకు జనవరి నెల నుండి వేతనాలు అందలేదని, అందువల్ల పనులు చేసిన కూలీలకు తక్షణమే వేతనాలందే విధంగా చూడాలని అన్నారు.ఈ సందర్భంగా ఏపీవో హేమ సుందర్ మాట్లాడుతూ మండలంలో ఉపాధి పని కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ పనులు కల్పిస్తామని, ప్రస్తుతం మండలంలో 4,865 మంది పైగా కూలీలు ఉపాధి హామీ పనులకు వెళుతున్నారని తెలిపారు. అలాగే పనులు చేసిన కూలీలకు త్వరలో ప్రభుత్వం వేతనాలు చెల్లిస్తుందని తెలిపారు.

## అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వాసు జూనియర్ కాలేజీ పై చర్యలు తీసుకోవాలి..!!!

### ప్రాక్టికల్స్ మరియు రికార్డ్ పేరుతో వేలల్లో ఫీజులు దోపిడీ..!!




విజయనగరం,జిల్లా ప్రతినిధి, బొద్దాన. శ్రీనివాస్...(శుభోదయం న్యూస్): ఫిబ్రవరి నెలలో ఇంటర్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ ఉంటాయి.దానికి సంబంధించి ప్రాక్టికల్ రుసుము ఎటువంటిది వసూలు చేయకూడదని ప్రభుత్వ జీవోలు ఉన్నప్పటికీ.జీవోలను తుంగలో తొక్కి విచ్చలవిడిగా డబ్బులు వసూలుకు పాల్పడుతున్న విద్యాసంస్థలు.ఇంత జరుగుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం వెనక రహస్యం ఏమిటి.చాలా విద్యాసంస్థల్లో ల్యాబ్ పరికరాలు లేకుండా ఎలా ప్రాక్టికల్స్ నిర్వహిస్తారని అన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారుల అండతోటే ఇలా విచ్చలవిడిగా జరుగుతుందని



ఆరోపించారు.విద్యార్థుల నుంచి సుమారుగా 1500 నుంచి 1800 వసూలు చేయడం,వస్తున్న ఇంటర్నల్ కి ఈ డబ్బులు పంచాలి,అనడం, బొబ్బిలి రెవెన్యూ డిపార్ట్మెంట్ వారు (ఆర్ ఐ) తక్షణమే స్పందించి వాసు జూనియర్ కాలేజ్ పై చర్యలు తీసుకోవాలని కోరారు .ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు నిద్ర విడిచి.ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి,విద్యాసంస్థల యాజమాన్యం కాకుండా,విద్యార్థులు అడిగి సమస్యలు తెలుసుకున్నాం అని అన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే బేబీ నాయన...



విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన.శ్రీనివాస్.(శుభోదయం న్యూస్):బొబ్బిలి మండలం, మెట్టవలస గ్రామానికి చెందిన కెల్ల శంకర్రావు అనారోగ్యానికి గురైన విషయం ఎమ్మెల్యే గారి దృష్టికి రావడంతో, సీఎం సహాయనిధి నుంచి రూ37,100/- ల ఆర్థిక సహాయం అందేలా కృషి చేసి, ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆ చెక్కు ను ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన)అందజేశారు..!!

## వ్యవసాయ రంగానికి 14 అంకెల విశిష్ట సంఖ్య (ఫార్మర్ రిజిస్ట్రీ) నమోదు కార్యక్రమం



దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): దోర్నాల మండల రైతుసోదరులనుద్దేశించి మండల వ్యవసాయ అధికారి , దోర్నాల.డి. జవహర్ లాల్ నాయక్ గారు 14 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య గురించి పలు విషయాలను వివరించారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 14 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందించనుంది. కావున పొలము ఉన్న ప్రతి రైతు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలు రాయితీలు పొందాలంటే ఈ 14 అంకెల విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) తప్పనిసరిగా నమోదు చేపించుకోవలెను. రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం.ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం. రైతు గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియలో ముఖ్యాంశాలు: రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య.ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది.ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుంది.14 అంకెల విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) పూర్తి చేసుకున్న రైతులకు దిగువ తెలిపిన ప్రభుత్వ పథకాలు వర్తించును.1.పీఎం కిసాన్ చెల్లింపులు 2.అన్నదాత సుఖీభవ3.పంటల భీమా 4.పంట రుణాలపై వడ్డీ రాయితీ 5.రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు,6.రాయితీ పై సూక్ష్మ పోషకాలు,7.సూక్ష్మసేద్యం పై రాయితీ,8.పంట రుణాలు9.పెట్టుబడి సాయం తదితర పథకాలలో నేరుగా లబ్ది పొందే అవకాశం కలుగుతుంది.అంతేగాక సత్వర పరిహారం అందుటకు ఉపయోగపడుతుంది. నీటిపారుదల, తెగుళ్ళ నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడానికి తోడ్పడుతుంది. గ్రామ సచివాలయ%ూ% లో అగ్రికల్చర్ అసిస్టెంట్ , గ్రామ రెవిన్యూ అధికారి మొదలగు సిబ్బందిని సంప్రదించి, రైతు గుర్తింపు సంఖ్యను (14 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య) పొందవచ్చు. ప్రస్తుతం రాష్ట్రంలో భూమి గల ప్రతి రైతుకు, మున్ముందు కౌలు రైతులకు, భూములేని వ్యవసాయ కూలీలు, ఇతర వ్యవసాయ ఆధారిత వృత్తులలో ఉన్న వారికి ఇది వర్తిస్తుంది. నమోదు విధానం: రైతులు దిగువ తెలిపిన పత్రాలను తీసుకుని గ్రామంలో రైతు సేవా సిబ్బందిని కలిసి రైతు గుర్తింపు సంఖ్య (14 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య) పొందే ప్రక్రియను పూర్తి చేసుకోవలసిందిగా మనవి చేస్తున్నాము.1.ఆధార్ నెంబర్ 2.ఆధార్ అనుసంధారిక ఫోన్ 3.భూమి రికార్డులు వివరములు (పట్టాదారు పాస్ బుక్)పూర్తి వివరములకు రైతు సేవా కేంద్రంలో ఉన్నటువంటి గ్రామ సహాయకులను సంప్రదించవలసిందిగా తెలియజేయడమైనది.

## మస్తాన్ కు ఆర్థిక సహాయం అందజేసిన సెల్ పాయింట్ వర్కర్స్ యూనియన్



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర శుభోదయం న్యూస్: షేక్ మస్తాన్ కు ఆర్థిక సహాయం అందజేసిన సెల్ పాయింట్ వర్కర్స్ యూనియన్ సభ్యులు. మండలంలోని లక్ష్మీ నరసాపురం గ్రామం నందు సోమవారం గత కొంతకాలంగా డయాలసిస్తో బాధపడుతున్న మస్తాన్ ను పరామర్శించిన ది పామురు సెల్ పాయింట్ వర్కర్ యూనియన్ సభ్యులు. అనంతరం వారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సెల్ పాయింట్ యూనియన్ అధ్యక్షుడు వరప్రసాద్, యూనియన్ కార్యదర్శి వెంకట మహేష్,యూనియన్ సభ్యులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి
### పామూరు నుంచి రాష్ట్రస్థాయి క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యం
### ఎం జయ కుమార్, సెయింట్ మార్క్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని ప్రముఖ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సెయింట్ మార్క్స్ ఆట స్థలం నందు సెయింట్ మార్క్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ ఎం జయ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి బాస్కెట్ బాల్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కోచ్ లు హాజరయ్యారు. ప్రారంభోత్సవం సందర్భంగా ఒంగోలు కందుకూరు టీముల మధ్య బాస్కెట్ బాల్ మ్యాచ్ నిర్వహించారు. హెూరా హెూరీగా జరిగిన ఈ మ్యాచ్ లో కందుకూరు



టీం సభ్యులు విజయం సాధించారు. చదువు తోపాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించాలిఈ సందర్భంగా కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ ఎం జయ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని సూచించారు. క్రీడారంగంలో విద్యార్థులు ప్రావీణ్యం సాధించేందుకు సెయింట్ మార్క్స్ విద్యా సంస్థ కట్టుబడి ఉందని అన్నారు. పామూరు నుంచి జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒక గొప్ప లక్ష్యంతో ముందుకు సాగుతున్న సెయింట్ మార్క్స్ సంస్థకు గడచిన ఎన్నో సంవత్సరాలనుంచి సహకరించిన సహకరిస్తున్న అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రకాశం జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్



సెక్రటరీ టి సుబ్బారావు, ఇండియన్ రైల్వే కోచ్ సిహెచ్ వెంకటప్రసాద్, ఎస్ కే జిలాని, శ్రీనివాసులు, సెయింట్ మార్క్స్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది స్థానిక పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ రత్న ని మర్యాదపూర్వకంగా కలిసిన డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అంజన్ బాబు..




ఉమ్మడి,అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర ":-( శుభోదయం న్యూస్) పుట్టపర్తి ఎస్పీ కార్యాలయం నందు సోమవారం సిపిఐ అనుబంధం (డి హెచ్ పి ఎస్) దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అంజన్ బాబు జిల్లా ఎస్పీ వి.రత్న ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రత్న తో అంజన్ బాబు మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీలపై అధికమైన అధికంగా దాడులు జరుగుతున్నాయని వాటిని అరికట్టాలన్నారు. గత మూడు రోజుల క్రితం పుట్టపర్తి మండలం కంబాలపర్తి గ్రామం నందు అదే గ్రామానికి చెందిన కొంతమంది గ్రామస్తులు మూకుమ్మడిగా కలిసి ఎస్సీల పై దాడులు చేశారని ఎస్పీ ఎదుట వాపోయారు. వాటి విచారించి దాడులలో జరిగిన ఘటాన్ని పరిశీలించి తగు న్యాయం చేయవలసిందిగా ఎస్పీ ని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సాకే రామకృష్ణయ్య, జిల్లా కోశాధికారి ఎల్వి రమణ,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చంద్ర తలుపుల సిపిఐ మండల కార్యదర్శి జగిల ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కదిరి పట్టణ పరిధిలో గోశాల ఏర్పాటు చేసి గోవులను గోశాలకు తరలించాలి
### రెవెన్యూ డివిజనల్ మేజిస్ట్రేట్ కి వినతిపత్రం అందించిన హిందూ ధార్మిక సంస్థలు






ఉమ్మడి,అనంతపురం జిల్లా బ్యూరో నరేంద్ర (శుభోదయం న్యూస్ ): సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనం నిత్యం భక్తులు వందల సంఖ్యలో వస్తూ ఉంటారు.శ్రీ వారికి ముక్కు బడిగా కొద్ది మంది గోవులను దానంగా వదిలి వెళ్ళడం జరుగుతోంది.అలా వదిలి వెళ్లిన గోవులను ఆలయ అధికారులు పట్టించుకోక పోవడం వల్ల నిత్యం కదిరి పట్టణంలో ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదాల కారణంగా గాయాలు పాలు అవుతున్నాయి కొన్ని కొన్ని సందర్భాల్లో చనిపోతున్నాయి.శ్రీ వారి దర్శనం కోసం వచ్చే భక్తుల వద్ద గోసంరక్షణ పేరుతో విరాళాలు సేకరిస్తున్నారు తప్ప గోవులను ( వీధుల్లో ) సంరక్షించడంలో చొరవ చూపడం లేదు.ఆలయ అధికారులకు ఆదాయం మీద ఉన్న శ్రద్ధ గోవులను సంరక్షించడంలో లేదని శ్రీ వారికి సంబంధించిన స్థలంలో గోశాలను కదిరి పట్టణానికి 3 లేదా 5 కిలోమీటర్ల పరిధిలో ఏర్పాటు చేసి గోవులను గోశాలకు తరలించాలని , అదే విధంగా కదిరి పట్టణ జనాభా క్రమంగా పెరుగుతూ వస్తోందని దానికి అనుగుణంగా హిందువులకు కంటూ ఒక స్మశాన వాటిక లేదంటూ ఎవరైనా కాలం చేస్తే కాలువలు చెరువులు రోడ్డుకు ఇరువైపులా పూడ్చాల్సిన పరిస్థితి ఏర్పడిందని వరదలు,రోడ్డు విస్తరణ కారణంగా ఆ సమాధులను తొలగించడం జరుగుతోందని కదిరి పట్టణ ప్రజలు,హిందూ ధార్మిక సంస్థల తరపున ఆర్డీవో కి విన్నవించుకుంటున్నామని విశ్వహిందూ పరిషత్ , భజరంగ్ దళ్ , హిందూ ధార్మిక సంస్థలు ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో వినతి పత్రం అందించడం జరిగింది.ఆర్డీవో సానుకూలంగా స్పందించి సాధ్యం అయినంత తొందరగా ఈ సమస్యలకు అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి , సాయి కుమార్ యాదవ్ , వక్కల సుధాకర్ , లక్ష్మణ కుటాల,గణేష్ నాయక్ , రాజేంద్ర ప్రసాద్,పవన్ కుమార్, కుమ్మర సోమ శేఖర్ , సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి రావినూతల కోటయ్య మాదిగ



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసి పసుపుగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన కనిగిరి నియోజకవర్గం ఎంఆర్పిఎస్ ఇంచార్జి రావినూతల కోటయ్య మాదిగ, పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు. హైదరాబాదులోని మంద కృష్ణ మాదిగ స్వగృహంలో కలసి పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా శాలువా కప్పి పూలమాలలతో సన్మానించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులతో మాట్లాడుతూ త్వరలో జరగబోయే లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమానికి కనిగిరి నియోజవర్గం నుంచి వేల వాహనాలు రావాలని కృష్ణ మాదిగ అన్నట్లు కోటయ్య మాదిగ తెలిపారు,ఆరు మండలాలు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నాయకులు గ్రామాలలోకి వెళ్లి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరినట్లు వివరించారు, కార్యక్రమానికి వచ్చే ప్రతి ఒక్కరూ ఒక డప్పు తీసుకొని రావాలని అన్నారు,ప్రకాశం జిల్లాలో మేజర్ నియోజకవర్గం కనిగిరి అని గుర్తు చేసినట్లు కోటయ్య మాదిగ తెలిపారు.

## ఉపాధి హామీ పనుల్లో ప్రతివారం స్పష్టమైన పురోగతి కనిపించాలి!
### జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ తమీమ్ అన్సారియా వెల్లడి




టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) : ఉపాధి హామీ పనుల్లో ప్రతివారం స్పష్టమైన పురోగతి కనిపించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ తమీమ్ అన్సారియా అన్నారు. సంబంధిత అధికారులు సోమవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలియజేస్తూ ఒంగోలు ప్రకాశం భవన్ కార్యాలయం నుండి సోమవారం మండల స్థాయి అధికారులతో పలు అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి తమిమ్ అన్సరియా మాట్లాడుతూ ఉపాధి కూలీల మొబిలైజేషన్ సగటు వేతనం పెంపుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎమ్మెస్ ఎం ఈ సర్వేల్లో రోజువారి లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలన్నారు. ప్రధానంగా గ్రామ వార్డు సచివాలయాల ద్వారా అందించే సేవల్లో నిర్లక్ష్యాన్ని సహించబోమన్నారు. మాఫింగ్లో లేని రేషన్




కార్డులు గుర్తించడంతో పాటు భూములు రికార్డుల పరంగానూ పరిశీలించి మిస్సింగ్ సిటిజన్స్ను మాపింగ్ చేయాలని తెలిపారు. హౌస్ హెూల్ జియో టాగింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని ఎన్ పి సి ఐ సర్వే త్వరగా చేయాలన్నారు. ఆరేళ్ల లోపు చిన్నారులకు ఆధార్ కార్డు మంజూరుపై దృష్టి సారించాలని ఆధార్ కార్డు జారీ చేయడానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సచివాలయాల ఉద్యోగులు ఉదయం సాయంత్రం కచ్చితంగా బయోమెట్రిక్ హాజరు వేయాలన్నారు. ఇదిలా ఉండగా అసంఘటిత కార్మికులకు ఈ - శ్రమ్ కార్డుల నమోదు ప్రక్రియను సచివాలయ ఉద్యోగులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఓ బి చిన్న ఓబులేసు జడ్పీ సీఈఓ చిరంజీవి డి డబ్ల్యు ఎం ఏ పి, డి జోసఫ్ హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్ బిసి కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు తదితర ముఖ్య అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న కనిగిరి జెడ్పిటిసి మడతల



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): ఒంగోలులోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆదివారం జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ గారి అధ్యక్షతన జరిగిన సర్వసభ సమావేశంలో కనిగిరి జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం లోని కనిగిరి మండలం సంబంధించిన పెండింగ్ బిల్లులు, మండలంలోని సమస్యలు గురించి వివరించారు. అంతేకాకుండా కొత్త వర్కులు మంజూరు మరియు అలాగే రాబోవు ఎండాకాలం మంచినీటి కొరత లేకుండా చూడాలని, నీరు ఉపయోగంలో ఉన్న కొట్టుడు బోర్లను, కొళాయి బోర్లను వినియోగంలోకి తీసుకు రావలసిందిగా జడ్పీ చైర్మన్ గారిని కోరడమైనది.

## సంచార 36 జాతుల రుణం మంజూరు చేయవలసిందిగా ఎంపీడీవో ఎం రత్నం గారికి వినతి..!!!

### సంచార జాతుల గౌరవ సలహాదారులు రామోద్రి గోవిందరావు...



విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన.శ్రీనివాస్.(శుభోదయం న్యూస్):రాంభద్రాపురం మండలం ఎంపీడీవో రత్నం గారి తో దాసరి కుటుంబ సభ్యులు తో కలసి సబ్సిడీ లోన్ లుకు ప్రభుత్వం దరఖాస్తు విషయమై మాట్లాడి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సంచార 36 జాతులు మాది దాసరి బీసీ "ఎ "సీరియల్. నెంబర్ "6"మా కులాలు కూలీ,నాలి చేస్తూ కష్టంతో బ్రతుకులు సాగిస్తున్నారు మీ ,ప్రభుత్వ సహాయ, సహకారాలు అందజేవలసిందిగా వినాయపూర్వకంగా అభ్యర్ధనఏపీ.రాష్ట్ర సంచార (36)జాతులు అభివృద్ధి మండలి గౌరవ సలహాదారులు.ఏపీ రాష్ట్ర దాసరి (ఏ పీ డి ఆర్ పీ స్) ఉపాధ్యక్షులుబొబ్బిలి.

## నాగిడి గాయత్రికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సత్కారం



అవనిగడ్డ, (శుభోదయం న్యూస్): ప్రోత్సాహక నగదు బహుమతి అందించిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరిగిన 38వ జాతీయ క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన నాగాయలంక బాలిక నాగిడి గాయత్రిని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఘనంగా సత్కరించారు. సోమవారం సాయంత్రం అవనిగడ్డలోని గాంధీక్షేత్రంలో జాతీయస్థాయిలో కనోల్ స్లాలం (కే-1)లో స్వర్ణ పతకం సాధించిన సందర్భంగా ఆమెను అభినందించారు. గాయత్రిని, ఆమె సోదరుడిని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ సత్కరించి రూ.15 వేలు ప్రోత్సాహక నగదు బహుమతి అందచేశారు. గాయత్రి తల్లిదండ్రులు నాగిడి నాగబాబు - వెంకట నాగేశ్వరమ్మ దంపతులు, మేనత్త లక్ష్మీ కుమారి - వెంకట్రావ్ దంపతులను అభినందించారు. టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, ఎన్ఆర్ఐ బొబ్బా గోవర్ధన్ అభినందించారు.

## బజాజ్ షోరూం షబ్బీర్, షంషీర్, సాదిక్ వారి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న యారవ, డివి, సయ్యద్, పిడుగు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని బజాజ్ షోరూం అధినేతలు షేక్ షబ్బీర్, షంషీర్, సాదిక్ ల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు సోదరుడు కృష్ణ, పామూరు మాజీ సర్పంచ్ డివి మనోహర్, టిడిపి జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ అమీర్ బాబు, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పిడుగు శ్రీనివాసులు పాల్గొని నూతన గృహప్రవేశ కార్యక్రమం నిర్వహిస్తున్న షబ్బీర్, షంషీర్, సాధిక్ లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాయపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శివన్నారాయణ రెడ్డి, వై అస్లీమ్ శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ఆలపాటి రాజా విజయం తథ్యం

### .మాజీ ఎమ్మెల్యే, మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి



ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం.(శుభోదయం న్యూస్ ):ఉమ్మడి కృష్ణా - గుంటూరు జిల్లాల ఎన్డీయే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం తథ్యమని మాజీ ఎమ్మెల్యే, మాదిగ కార్పొరేషన్ చైర్ పర్సన్, ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ ఉండవల్లి శ్రీదేవి పేర్కొన్నారు. కొండపల్లి టీడీపీ కార్యాలయంలో శనివారం రాత్రి సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీదేవి మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టి కృషి చేయాలని సూచించారు. నామినేషన్ కార్యక్రమానికి వేలాదిగా జనం తరలి వచ్చారని, ప్రచారంలో ఆయనకు వస్తున్న ఆదరణ చూస్తే గెలుపు నల్లేరుపై నడకే అనిపిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి




చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుందన్నారు. గత ప్రభుత్వంలో రహదారులపై ప్రయాణం ఉయ్యాల.. జంపాల మాదిరిగా ఉండేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రహదారులు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ప్రభుత్వం పింఛన్లు పెంచి అందిస్తుందని, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల పథకం అమలవుతుందని, త్వరలోనే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ పథకం ప్రారంభమవుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధిని కాంక్షించే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా ని గెలిపించాలని కోరారు. అనంతరం ఉండవల్లిని స్థానిక టీడీపీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ అబ్జర్వర్ ధారూనాయక్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చుట్టుకుదురు శ్రీనివాసరావు , కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అత్యధిక మెజారిటీ అందించాలి : ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

అవనిగడ్డ (శుభోదయం న్యూస్): క్రమశిక్షణ కలిగిన అవనిగడ్డ నియోజకవర్గ కూటమి కార్యకర్తల కృషితో ఆలపాటి రాజాకు జిల్లాలో అత్యధిక మెజారిటీ అవనిగడ్డ నియోజకవర్గం నుంచే అందించాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం అవనిగడ్డ గాంధీక్షేత్రంలో శాసనమండలి ఎన్నికల సందర్భంగా కూటమి బలపరిచిన ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోసం కూటమి నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ కూటమి నాయకులు పట్టభద్రులు, ఉపాధ్యాయ సంఘాలు, విద్యాసంస్థలు, న్యాయవాదుల వద్దకు, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలకు వెళ్లి ఆలపాటి రాజాకు మద్దతు కోరాలని పిలుపునిచ్చారు. పట్టభద్రులు, ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు, పెన్షనర్లు రాజకీయాలకు అతీతంగా ఆలపాటి రాజాకు తమ సంపూర్ణ మద్దతు ఇవ్వాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలపై, పెన్షనర్లపై గత వైసీపీ ప్రభుత్వం అనుసరించిన కక్ష సాధింపు, ప్రతీకార ధోరణి కూటమి ప్రభుత్వం అనుసరించటం లేదన్నారు. ఇకపై కూడా అనుసరించబోదన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించగలిగే నాయకుడు ఆలపాటి రాజేంద్రప్రసాదుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు మద్దతు ఇవ్వాలని కోరారు. ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు, పెన్షనర్లకు ఒకటో తేదీ జీతాలు, పెన్షన్లు ఇవ్వటంతో పాటు స్వేచ్ఛాయుత వాతావరణంలో అధికారులు పనిచేసే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింప






చేయాలనే ఆకాంక్షతో పనిచేసే నాయకుడు చంద్రబాబు అని తెలిపారు. కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాదును పట్టభద్రులు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్, ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ పరిశీలకులు కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ స్వచ్ఛ రాజకీయాలకు మారుపేరైన మండలి బుద్ధప్రసాద్ సారధ్యంలో అవనిగడ్డ నియోజకవర్గం నుంచి ఆలపాటి రాజాకు అత్యధిక మెజారిటీ వస్తుందనే విశ్వాసం ఉందన్నారు. ఎన్నికలకు సమయం తక్కువ ఉన్న నేపథ్యంలో ప్రచార ప్రక్రియను ప్రణాళికతో వేగవంతం చేయాలని కూటమి నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పట్టభద్రులను పోలింగ్ బూత్ వరకు వచ్చేలా చేయడంతో పాటు నూతన ఓటర్లకు ఓటు వేసే విధానంపై అవగాహన కలిగించాలని కోరారు. ఈ సమావేశంలోనియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, ఎన్ఆర్ఐ బొబ్బా గోవర్ధన్ ప్రసంగించారు. జనసేన జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, బీజేపీ మండల అధ్యక్షులు శోభిల ఏడుకొండలు, టీడీపీ ఎస్సీ సెల్ నియోజకవర్గ నాయకులు కర్రా సుధాకర్, భావదేవరపల్లి సర్పంచ్ మండలి ఉదయ భాస్కర్, ఎంపీటీసీ బొప్పన భాను, నీటి సంఘం అధ్యక్షులు దాసినేని శ్రీను, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాధ్ ప్రసాద్, కూటమి నాయకులు బాసు నాంచారయ్య నాయుడు, మండలి రామ్మోహనరావు, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, సిద్దినేని అశోక్ నాయుడు, అన్నపరెడ్డి వెంకటస్వామి, దేగల రాఘవ, ముళ్లపూడి శ్రీనివాస్, మేడికొండ విజయ్, కూనపరెడ్డి చంద్రశేఖర్, కంచర్ల ఆనంద్, యలవర్తి చిన్నా, భోగిరెడ్డి బుజ్జి, యాసం లంకమ్మ, బచ్చు రాఘవయ్య,

గరికపాటి హరిబాబు, మండలి శేషు, అడపా శ్రీను, దామెర్ల సతీష్, చెన్ను శివాజీ, అన్నపరెడ్డి రాందాస్ పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలో విద్యార్థుల నుండి అక్రమ వసూలు

# అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిని తక్షణమే సస్పెండ్ చేయాలి



## విద్యార్థి తండ్రి - వెంకట ప్రసాద్ డిమాండ్

విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన.శ్రీనివాస్,(శుభోదయం న్యూస్):బొబ్బిలి పురపాలక సంఘ పరిధిలో గల గొల్లపల్లి గ్రామంలో ఉన్న శ్రీ వేణుగోపాల పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయుడు చింతాడ అరుణ్ కుమార్ లను తక్షణమే సస్పెండ్ చేయాలని అదే పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న మణికంఠ విద్యార్థి తండ్రి వెంకట ప్రసాద్ డిమాండ్ చేశారు. పాఠశాలలో విద్యార్థులు యూనిఫారం వెయ్యకపోతే 50 రూపాయలు, షూ వేయకపోతే పది రూపాయలు, బెల్ట్ వేయకపోతే 20 రూపాయలు చొప్పున వ్యాయామ ఉపాధ్యాయుడు చింతాడ అరుణ్ కుమార్, తో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు వసూలు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు. వీరిద్దరిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గతంలో బొబ్బిలి డిప్యూటీ డిఇఓ కు ఫిర్యాదు చేయడం జరిగిందని, కానీ ఇంతవరకు వారి ఇద్దరిపై ఎలాంటి చర్యలు బొబ్బిలి డిప్యూటీ డిఇఓ తీసుకోలేదని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న గొల్లపల్లి శ్రీ వేణుగోపాల పురపాలక సంఘ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు చింతాడ అరుణ్ కుమార్, లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విజయనగరం జిల్లా కలెక్టర్, మరియు విద్యాశాఖ (డీఈవో) జిల్లా అధికారులను ఆయన కోరారు. ఇలా విద్యార్థుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు చింతాడ అరుణ్ కుమారులను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే రంగారావు( బేబీ నాయన )తక్షణమే స్పందించి, గొల్లపల్లి శ్రీ వేణుగోపాల పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న శ్రీనివాసరావును, వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న చింతాడ అరుణ్ కుమార్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని లేనియెడల కూటమి ప్రభుత్వం పై చెడ్డ పేరు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఎందుకంటే పదో వార్డుకు చెందిన కౌన్సిలర్ ప్రతినిధి(కాకాల వెంకట్రావు) ఫోన్ ద్వారా విద్యార్థి తండ్రికి బెదిరింపులు చేయడం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటం వలన విద్యార్థి తండ్రిని బెదిరించడానికి పలు కారణాలు కనిపిస్తున్నాయి. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే (బేబీ నాయన) స్పందించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావును, వ్యాయామ ఉపాధ్యాయుడు చింతాడ అరుణ్ కుమార్ ను తక్షణమే సస్పెండ్ చేస్తే కుటమి ప్రభుత్వం ప్రజల, విద్యార్థుల తల్లిదండ్రుల పక్షాన, విద్యార్థులకు న్యాయమైన విద్యను అందించే విధంగా, పని చేస్తుందని ప్రజలు భావిస్తారని ఆయన అన్నారు. లేనియెడల విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఫిర్యాదు చేసి, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు హింసిస్తున్నారని ఫిర్యాదులు చేస్తానని ఆయన హెచ్చరించారు.





# రష్మిక.. కనీసం పెళ్లికి అయినా గంట టైమిస్తుందా?

'పుష్ప 2 ది రూల్' అద్భుత విజయాన్ని ఆస్వాధిస్తోంది రష్మిక మందన్న. ఈ సమయంలో తన వ్యక్తిగత కమిట్ మెంట్లను కూడా విడిచిపెట్టడం లేదు. తాజాగా తన బెస్ట్ ఫ్రెండ్ సంగీత్ కార్యక్రమానికి రష్మిక హాజరయ్యారు. సంగీత్ వేడుక కోసం గంటసేపు ప్రయాణించి కేవలం 15 నిమిషాలు మాత్రమే అక్కడ సమయం గడిపానని చెప్పారు. ప్రయాణ సమయాన్ని కూడా అక్కడ స్నేహితురాలి కోసం కేటాయించలేకపోయింది. వెంటనే తిరుగు ప్రయాణం అయ్యానని తెలిపింది. స్నేహితురాలి సంగీత్ కార్య క్రమం నుంచి ఫోటోలను కూడా రష్మిక షేర్ చేసారు. పొడవాటి కుర్తా, పైజామా, దుపట్టాతో ఆకర్షణీయమైన దుస్తుల్లో రష్మిక ఈ వేడుకకు హాజరయ్యారు. ప్రస్తుతం ఈవెంట్ కి సంబంధించిన ఓ మూడు ఫోటోలు అంతర్జాలంలో షేర్ చేయగా అవి వైరల్ గా మారాయి. "వరుస కమిట్‌మెంట్ల కారణంగా ఈ వేడుకలో ఎక్కువ సమయం గడపలేకపోయానని రష్మిక వెల్లడించారు. నా బెస్టీ శ్రావ్యవర్మ సంగీత్ కోసం.. గంట పాటు అటూ ఇటూ ప్రయాణించాను. కేవలం 15 నిమిషాలు మాత్రమే వేడుకలో ఉ న్నాను. కానీ తనను కలిసినందుకు గర్వంగా ఉంది" అని రష్మిక సోషల్ మీడియాలో రాసారు. మై హీరోయిన్ మూమెంట్... సరైన సమయానికి అసైన్‌మెంట్ కోసం చేరుకునే మోడల్స్, నటీనటులు ఎల్లపుడూ ఆకర్షిస్తారు. అనుకున్నది సాధించడానికి నేను నా జీవి తంలో నిజంగా చాలా కష్టపడ్డాను. నేను-



కొంతవరకు-సాధించానని అనుకుంటున్నాను అని రష్మిక తెలిపింది. సరైన వ్యక్తు లతో కలిసి పని చేయడం కూడా ముఖ్యం. తెరవెనక పని చేసే సాంకేతిక నిపుణుల సాయంతోను ఇదంతా సాధ్యమైంది అని వెల్లడించింది.



# ఆదమరిచి కెమెరా ముందు ఉత్తమ నటి

జాతీయ ఉత్తమ నటిగా ఆమె సుప్రసిద్ధురాలు. కెరీర్‌లో ఎన్నో ఫైనెస్ట్ పెర్ఫామెన్సెస్‌తో ప్రజల హృదయాల్లో నిలిచారు. 53 వయసులోను బిజీ నటి. ఏజ్‌లెస్ బ్యూటీగా నేటితరంతో పోటీపడుతూ దూసుకెళుతోంది. సోషల్ మీడియాల్లోను

ఎ్ో టో ష ూ ట్ల తో ఆ క ట్టు కు ం టో ం ది. తాజాగా ఈ సీనియర్ నటి ఓ ఫోటోషూట్ లో పాల్గొంది. అయితే కెమెరా ముందు మైమరిచి రెచ్చిపోయింది. చెప్పులు గిరాటేసి.. సోఫాలో ఆదమరిచి కెమెరాకు ఫోజులిచ్చింది. బ్లాక్ ఫ్రాక్ ధరించి కెమెరా ముందు రెచ్చిపోయిన ఈ బ్యూటీ ఎవరో పరిచయం అవసరం లేదు. నటి టబు రకరకాల భంగిమలతో ఫోజులివ్వగా, కెమెరా ఫ్లాష్‌లు మెరిసాయి. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది. 53ఏళ్ల వెటరన్ నటి టబు తన కెరీర్ ఆద్యంతం ప్రయోగాత్మక పాత్రల్లో నటించి

మెప్పించారు. ఇటీవల %-%క్రూ%-% చిత్రంలో ఎయిర్ హొస్టెస్ గా గ్లామరస్ పాత్రలో ఆకట్టుకున్న టబు, ఆంగ్ల వెబ్ సిరీస్ %-%డూన్: ప్రొఫెసీ%-%లో అద్భుత నటనతో అలరించారని ప్రశంసలు అందుకుంటున్నారు. నటిగా సుదీర్ఘమైన అనుభవాన్ని ఉపయోగించి %-%డూన్%-% చిత్రంలో నన్ పాత్రలో నటించిందని ప్రశంసలు కురుస్తున్నాయి. పరిపూర్ణమైన నటప్రతిభతో టబు తన పేరును ప్రపంచ పటంలో చిరస్థాయిగా నిలుపుకుందని తిభతో టబు తన పేరును ప్రపంచ పటంలో చిరస్థాయిగా నిలుపుకుంఅమెరికా ప్రజలు, ఎన్నారైలు ప్రశంసిస్తున్నారు. డూన్‌లో కీలక పాత్రధారి ఎమిలీ వాట్సన్ టబును ప్రశంసిస్తూ.. %-%నిజమైన నిధి%-% అని వ్యాఖ్యానించారు. %--%టబుతో కలిసి పనిచేయడం చాలా అందమైన అనుభవం. ఆమె నిజమైన నిధి.. చాలా అందమైన ఉదారమైన వ్యక్తి.. అద్భుతమైన నటి.. మేం కలిసి కొంత నాణ్యమైన సమయాన్ని గడిపాము%--% అని ఎమిలీ హిందూస్తాన్ టైమ్స్‌తో అన్నారు. తాము కలిసి విందు వినోదాల్లో మునిగి తేలామని కూడా తెలిపారు.

# కావ్య పాప గ్లామర్ ఫీస్ట్

గంగోత్రి, బాలు సినిమాలలో చైల్డ్ యాక్టర్ గా నటించిన కావ్య కళ్యాణ్ రామ్ ను అంత ఈజీగా ఎవరూ మర్చిపోరు. ఈ పిల్లి కళ్ళ పాప 'మసూద' సినిమాతో హీరోయిన్ గా మారింది. మొదటి చిత్రంతోనే సక్సెస్ అందుతుంది. తర్వాత 'బలగం' మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ దక్కింది. ఈ రెండు సినిమాలు ఆమెకు టాలీవుడ్ లో మంచి క్రేజ్ తీసుకొచ్చాయి. తర్వాత శ్రీ సింహకు జోడీ 'ఉస్తాద్' సినిమాలో ఈ బ్యూటీ నటించింది. అయితే ఈ చిత్రం చెప్పుకోదగ్గ స్థాయిలో సక్సెస్ కాలేదు. ఈ మూవీ తర్వాత ఇప్పటివరకు కావ్య కళ్యాణ్ రామ్ కొత్త చిత్రం అయితే రాలేదు. కానీ సోషల్ మీడియాలో ఆమె చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఇన్ స్టాగ్రామ్ లో తన అప్డేట్స్ షేర్ చేస్తూ ఉంటుంది. అలాగే అప్పుడప్పుడు గ్లామర్ ఫోటోలతో ఎట్రాక్ట్ చేస్తోంది. ఈ అమ్మడు ఫోటోలకు సోషల్ మీడియాలో మంచి క్రేజ్ ఉంది. అందుకే ఎలాంటి ఫోటోలు పెట్టిన వైరల్ అవుతూ ఉంటాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీ వైట్ కలర్ గౌన్ లో అదిరిపోయే లుక్స్ తో గ్లామర్ ఫోటోలని షేర్ చేసింది. ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ లుక్స్ లో కావ్య కళ్యాణ్ రామ్ మెస్మరైజ్ చేస్తోందనే మాట వినిపిస్తోంది. తన అందానికి కాస్త గ్లామర్ టచ్ ఇస్తూ కుర్రాళ్ళకి విజువల్ ఫీస్ట్ అందిస్తోందని కామెంట్స్ వస్తున్నాయి. ఈ ఫోటోలు పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆమె అందాన్ని వర్ణిస్తూ ఎమోజీలు పెడుతున్నారు. తెలుగు అమ్మాయిలను తెలుగు సినిమాల్లో హీరోయిన్స్ గా ఎంకరేజ్ చేయడం లేదనే మాట చాలా కాలంగా వినిపిస్తోంది. కావ్య కళ్యాణ్ రామ్ లాంటి హీరోయిన్స్ కి సరైన అవకాశాలు ఇస్తే స్టార్ హీరోయిన్ గా సత్తా చాటే అందం ఆమెకు ఉందని ఫ్యాన్స్ అంటున్నారు. ఈ స్థాయిలో గ్లామర్ ఫోటోలను చూసిన తర్వాత ఎవరైన సరే కావ్యకి పిలిచి మరి అవకాశాలు ఇస్తారనే కామెంట్స్ చేస్తున్నారు.



# రకుల్ బంగారు ధగధగలు

సౌత్ ని విడిచిపెట్టి బాలీవుడ్‌కి వెళ్లిపోయింది రకుల్ ప్రీత్ సింగ్. అక్కడ బాలీవుడ్ నటుడు, నిర్మాత జాకీ భగ్నానీని పెళ్లాడిన సంగతి తెలిసిందే. పెళ్లి తర్వాత రకుల్ కెరీర్ మరింత స్లో అయింది. ప్రస్తుతం దే దే ప్యార్ దే సీక్వెల్, భారతీయుడు 3 సినిమాలు మినహా కొత్త సినిమాకి సంతకం చేసిందే లేదు. అయితే సోషల్ మీడియాల వేదికగా రకుల్ తన అభిమానులకు టచ్ లో ఉంది. నిరంతరం ఫోటోషూట్లను షేర్ చేస్తూ ఫ్యాన్స్ ని యంగేజ్ చేస్తోంది. తాజాగా - ది పీకాక్ - మ్యాగజైన్ కవర్ ఫోటోషూట్‌తో అభిమానుల ముందుకు వచ్చింది. ఈ ఫోటోషూట్ లో రకుల్ బంగారు ధగధగలతో తళతళలాడింది. ఎంపిక చేసుకున్న పరికిణీ... వీ షేప్ బ్లౌజ్ కటింగ్ తనలోని ఆకర్షణను మరింత పెంచింది. ముఖ్యంగా గోల్డ్ ఛమ్కీలతో డిజైనర్ లుక్ ఎంతో స్పెషల్ గా కనిపిస్తోంది. ఎంపిక చేసుకున్న ప్రత్యేక డిజైనర్ లుక్ కి తగ్గట్టే మెడలో భారీతనం నిండిన ఆభరణాన్ని ధరించింది.



ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. ది పీకాక్ తో చిట్ చాట్ లో రకుల్ కొన్ని ఆసక్తికర విషయాలను తెలిపింది. తాను చిన్నప్పటి నుంచి బాలీవుడ్ సినిమాలు చూస్తూ పెరిగానని.. షారూఖ్ నటించిన డిడిఎల్‌జే .. కుచ్ కుచ్ హొతా హై వంటి రొమాంటిక్ లవ్ స్టోరి సినిమాలను చూస్తానని తెలిపింది. బాలీవుడ్ లో రొమాన్స్ జానర్ కి పిచ్చి అభిమానిని అని కూడారకుల్ వెల్లడించింది. సినిమా అభిమానిగా అన్ని జానర్ల సినిమాలను చూస్తానని తెలిపింది. అలాగే మ్యూజిక్ క్యాసెట్లు కొనడాన్ని కూడా ఇష్టపడతానని వెల్లడించింది.

